హైదరాబాదు ఎడిషన్
ఉదయం
హైదరాబాదు
బుధవారం
9-4-1975
THE ANDHRA PATRIKA
Regd. H/ HD-231

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

HYDERABAD EDITION

సంపుటం 62
సంచిక 9
పుటలు : 6
వెల : 25 పైసలు

సూర్యహాస్ ప్రియస్టైన్ వాడండి
సూర్యహాస్ సంస్థ, కంపెనీ, పిఠాపురం.

అందమైన ఉంగరాలు
స్వచ్ఛమైన వజ్రాలవి
బా పాలాల్ & కంపెనీ
నగలు చేయువారు, రటన్ బజారు, మద్రాస్-3.

మంత్రివర్గంలో ప్రస్తుతం మార్పులు చేర్పులు లేవు: జలగం ప్రకటన

(ఆంధ్రపత్రిక రాజకీయ విలేకరి)

హైదరాబాదు, ఏప్రిల్ 8: మంత్రి వర్గం నుంచి కొందరిని తగ్గించనున్నారని, మరి కొందరిని వెయ్యనున్నారని ఇప్పుడు (వెంటనే) లేదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఇవాళ వార్త చెప్పారు.

అయితే అసలు వేసుకోరా ఉన్న ప్రశ్నకు బదులుగా 'ఆశ లేపోతే మనిషి అసలు బ్రతక లేడు. లేనని నిరుత్సాహపరచడం మంచిది గాదు' అని ముఖ్యమంత్రి అన్నారు.

ముఖ్యమంత్రి ఢిల్లీలో ప్రధాని, కాంగ్రెసు అధ్యక్షులను కలుసుకొని ఈ రాత్రి హైదరాబాద్ వచ్చారు. విమానాశ్రయంలో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకట నారాయణ వారినికలుసుకొని వారితోనే కారులో గ్రీన్ లాండ్సుకు వచ్చారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు అసమ్మతి వర్గీయులతో కలసి పని చేస్తున్నారని మీరు ఫిర్యాదు చేశారని వచ్చిన వార్త గూర్చి ఏమంటారు. అనగా 'అది అబద్ధం, నిరాధారము, చిరిపిరసము' అయిన వార్త అంటామని ముఖ్యమంత్రి చెప్పారు.

కేంద్రమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గారికి కలవడం తటస్థించినదా అనగా వారు పిర్దుసెంటు. శ్రీ మొరార్జీ నిరశనవ్రతం పాడదిలో ఉన్నారని ముఖ్యమంత్రి బదులు చెప్పారు. శ్రీ నరసింహులువుగారిని కలిశారా అనగా 'ఆయన మధ్యాహ్నమే రాజధానికి వచ్చారు' అని ముఖ్యమంత్రి తెలిపారు. ఆ ఇద్దరి నాయకుల వర్గాలపైన మీరు ఫిర్యాదు పైవారికి చేశారా అనగా ఎవరినీ ఫిర్యాదు చేశారా అనగా 'ఎవరినీ గూర్చి తాము ఫిర్యాదు చెయ్యడానికి ఢిల్లీ వెళ్లలేదని, వారికి తెలియని వార్తలు ఏమి ఉంటాయని ముఖ్యమంత్రి బదులుచెప్పారు.

నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్మాణానికి అదనపు నిధులు రాగలవనే కేంద్ర మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యము, ప్రణాళికా సంఘ అధికారి శ్రీ హాక్సర్‌తో తాము జరిపిన చర్చలవల్ల తేలినదని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలోని విద్యుత్ ప్రాజెక్టులు బొగ్గుతో విద్యుత్ ఉత్పత్తి అయ్యే పెద్ద కర్మాగారాలు గూర్చి కేంద్రమంత్రి శ్రీ పంత్‌తో మాట్లాడారని ముఖ్యమంత్రి చెప్పారు.

తిరుపతికి విమానం

హైదరాబాద్ నుంచి తిరుపతికి త్వరలోనే విమానాలు మళ్లీ నడుస్తాయని కేంద్ర మంత్రి శ్రీ రాజబహదూర్ తమకు తెలిపారని ముఖ్యమంత్రి చెప్పారు. విజయవాడకు మళ్లీ విమానాలు వెళ్లడానికి కొంత కాలం పట్టుందని గూడా వారు చెప్పారని అన్నారు.

విశాఖ ఉక్కు

విశాఖ ఉక్కు కర్మాగారాన్ని గూర్చి శ్రీ చంద్రజిత్ యాదవ్‌తో మాట్లాడామని, వారు చెప్పిన ప్రకారము చేస్తున్నారని ముఖ్యమంత్రి ఒక ప్రశ్నకు బదులుగా చెప్పారు. పార్లమెంటులో కేంద్రప్రభుత్వము ఒక ప్రకటన చెయ్యగలదన్నారు.

రాష్ట్రంలో పరిస్థితి

ప్రధానమంత్రిని, కాంగ్రెసు అధ్యక్షులను తాము కలుసుకొన్నప్పుడు రాష్ట్రంలోని పరిస్థితికి వారు సంతోషముగా ఉన్నట్టుల తేలినదని, ఏ రాష్ట్రంలో టోటీ లేకుండా కాంగ్రెసు గెలుస్తోందని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు

తాత్కాలిక ప్రదేశ్ కాంగ్రెసులు దేశంలో ఎంతకాలం ఉంటాయి అనగా 'ఎన్నికలదాకా ఉంటాయి' అని ముఖ్యమంత్రి తెలిపారు. ఇక్కడ సంఘంలో చీర్పులు, మార్పులూ ఉంటాయా ఇతర రాష్ట్రాలలోపాటు అనగా ఇప్పటి కేమీ లేదని తరువాత మాట ఇప్పుడు అనవసరమని అన్నారు.

కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్యను కలుసుకున్నామన్నారు. ముఖ్యమంత్రి మంచి ఉత్సాహంగా, ఉల్లాసంగా కనిపించారు.

ప్రదేశ్ కాంగ్రెసును గూర్చి, మంత్రుల అడగ్గా 'అంతా బాగున్నది. దయచేసి అంటితో వదిలెయ్యండి' అని ముఖ్యమంత్రి పత్రికావారికి ఒక్క నమస్కారం పెట్టి సెలవు తీసుకున్నారు.

శుక్రవారం ఉదయం రాష్ట్రపతి భవనంలో జరిగిన రాష్ట్రగవర్నర్ల వార్షిక సమావేశంలో పాల్గొనేందుకు గవర్నర్లతోపాటు వెడుతున్న ప్రధానమంత్రి శ్రీమతి గాంధి, రాష్ట్రపతి ఫక్రుద్దీన్, గుజరాత్ గవర్నర్ శ్రీ విశ్వనాథ్, పశ్చిమబెంగాల్ గవర్నర్ శ్రీ డియాస్, హర్యానా గవర్నర్ శ్రీ చక్రవర్తి ఈ చిత్రంలో ఉన్నారు.

జె. పి. ప్రసంగాలు దేశద్రోహంకావా? బ్రహ్మానంద రెడ్డి సూటి ప్రశ్న

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: ఏప్రిల్ 2 న శ్రీ జయప్రకాష్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ పరిస్థితిని ప్రతిపాదించిన తీర్మానాన్ని లోక్‌సభ తిరస్కరించింది.

తీర్మానంపై జరిగిన చర్చలోపాల్గొంటూ జె. పి. వర్గం వారి రెచ్చగొట్టే ప్రసంగాలవల్ల ఆగ్రహంతెందిన వారి సాధారణ ప్రజానీకం మాత్రమే 2 న లేకే సంఘటనలని దేశీయాంగమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి అన్నారు. పోలీసు సైనిక దళాలలో అసంతృప్తి రెచ్చగొట్టే ప్రయత్నంగా శ్రీ జె. పి. చేసిన ప్రసంగాలు దేశద్రోహం క్రిందికి రావా? అని శ్రీ రెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వం ఆయనను అరెస్టు చేయాలని ఒక సభ్యుడు ప్రశ్నించగా అది చేసే విషయం అని ఆయన అన్నారు.

ప్రతిపక్షాల తరపున శ్రీ మిశ్రా ప్రతిపాదించిన తీర్మానం నోటి వోటులో తిరస్కరించబడింది.

తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, దేశంలో ఫాసిజం పెరగడానికి అనువైన పరిస్థితులను ప్రధాన మంత్రి, పాలకపక్షం కల్పిస్తున్నారని శ్రీ ఎన్. ఎన్. మిశ్రా ఆరోపించారు.

అలీఘడ్ సంఘటన, ప్రధాన న్యాయమూర్తి శ్రీ రాయ్‌పై జరిగిన హత్యా ప్రయత్నం పాలకపక్షం చర్యలేనని, అత్యవసర అధికారాలను చేపట్టడాన్ని సమర్థించుకోవడం కోసం హిట్లర్ ఏ విధమైన పద్ధతులు అనుసరించాడో, అదే విధమైన పద్ధతులను పాలక పక్షం అవలంబిస్తోందని ప్రధాని శ్రీ జయప్రకాష్‌పై దుష్ప్రచారాన్ని సాగిస్తున్నారని శ్రీ మిశ్రా అన్నారు.

రైల్వేమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా హత్య సందర్భంగా ప్రశ్నించబడిన వారంతా కాంగ్రెస్ వారే అయినప్పటికీ ఆయనహత్యకు జయ ప్రకాష్ కారణమని ఆరోపించేంత దూరం ప్రధాని వెళ్ళారని అన్నారు. కలకత్తా సంఘటన కేంద్ర ప్రభుత్వం పక్షం ప్రకారం జరిగినదేనని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఈ పక్షాన్ని అమలు జరిపిందని ఆయన ఆరోపణ చేశారు.

జయప్రకాష్ నారాయణ్ కారుపై జరిగిన దాడిని ఖండిస్తూ ప్రతిపాదించబడిన ఈ తీర్మానానికి కాంగ్రెస్ సభ్యులతో సి. పి. ఐ. ఒక సవరణను తీసుకురావడానికి ప్రయత్నించినది గాని సభాపతి శ్రీ జి. జి. స్వెల్ ఈ సవరణను త్రోసి పుచ్చారు.

అంతకుముందు సి. పి. ఐ. తప్ప తక్కిన ప్రతి పక్షాలు ఈ సవరణ శ్రీ జయప్రకాష్ నారాయణ ఆయన సహచరులు చేశారని దుష్ప్రచారం ప్రజలందానికి దోహదం చేస్తున్నారని నిందించడానికి జరిగిన ప్రయత్నమని ఆరోపించారు.

తీర్మానంపై జరిగిన చర్చలోపాల్గొన్న కమ్యూనిస్టేతర ప్రతిపక్ష సభ్యులంతా జె. పి. పై దాడిని కొందరు గుండాలు జరిపారని, పోలీసులు ఈ దుష్కృత్యాన్ని చూస్తూ పూరుకున్నారని ఆరోపించారు. ఈ ఆరోపణను కాంగ్రెస్ సభ్యులు ఖండిస్తూ నిరసన ప్రదర్శన జరిపిన యువకులకు బదులు ప్రకాశ్‌కు లంకారం చేసే ఉద్దేశ్యం లేదని వారించారు.

తీర్మానంపై గంటసేపు చర్చ జరిగింది. ముగ్గురుస్వతంత్ర కాంగ్రెస్, ప్రతిపక్ష సభ్యులు ఒకరొకరు బిగ్గరగా కేకలు వేసుకున్నారు.

భారత రాష్ట్రాలతో సమానప్రతిపత్తి: సిక్కిం విజ్ఞప్తి

గాంగ్‌టాక్, ఏప్రిల్ 8: సిక్కిం ప్రభుత్వానికీ గూడా భారతదేశంలోని ఇతర రాష్ట్రాలకు గల పూర్తి హక్కులు బాధ్యతలు సంక్రమించవలెయూలని సిక్కిం మంత్రి మండలి నేడు విజ్ఞప్తి చేసింది. సిక్కింలో ప్రస్తుతం చేయబడిన ఏర్పాటు ఈ కాలానికి అనుగుణమైన ఏర్పాటుకాదని, అది సిక్కిం ప్రజల అభీష్టాన్ని నెరవేర్చదని లేదని గూడా మంత్రి మండలి ఒక తీర్మానంలో పేర్కొన్నది.

రాజకీయాన్ని రద్దు చేయాలని కూడా మంత్రి మండలి మరో తీర్మానంలో ఉద్ఘాటించింది.

ఈ నిర్ణయాలతో ఒక తీర్మానాన్ని ఆమోదించడానికోసం ఏప్రిల్ 10 వ తేదీన సిక్కిం శాసనసభ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి మంత్రిమండలి నిర్ణయించింది.

కాపీకొట్టడానికి కాల్పులు: యుపిలో విచిత్ర సంఘటన

గోండా, (ఉత్తరప్రదేశ్), ఏప్రిల్ 8: ఉత్తర ప్రదేశ్ బోర్డు పరీక్షకు కూర్చుంటున్న విద్యార్థులంతా తమ తమ శక్త్యానుసారం సామూహికంగా కాపీలుకొట్టుకోడానికోసం వారిబంధుమిత్రులు, శ్రేయోభిలాషులు నేడు యుద్ధానికి తోడ్పడ్డారు. దాదాపు 300 మంది ఈ బాటకు జనం సరీక్షా కేంద్రం లోపలికి చొరపడి గాలిలో కాల్పులు జరిపారు. కాలేజీవంతా నానా భీభత్సంచేసి రణరణలూ, కిటికీలు బద్దలుకొట్టారు. ఈ దాడిలో ఇద్దరు పరీక్షాధికారులకు దెబ్బలు తగిలాయి. విద్యార్థులకు కాపీ కొట్టుకోడానికి తైము సరిపోకపోవడంవల్ల మరింత తైము ఇవ్వమని వారిని విద్యార్థుల బంధుకోటి బలవంతం చేశారు.

విద్యుత్‌వైఫల్యం: ఖైదీల పరారీ

కలకత్తా, ఏప్రిల్ 8: జల్సాయగులిలోని కారాగృహంలో విద్యుత్ సరఫరా ఆకస్మికంగా ఆగిపోవటాన్ని అదనుగా తీసుకున్న 12 మంది ఖయిదీలు కాపలావారిపై జులుంచేసి క్షేమంగా పారిపోయారు.

విద్యుత్ సరఫరా ఆగిపోయిన సమయంలోనే ఖయిదీలకు మంచినీళ్ళు యివ్వటానికి పోలీసు తలుపు తెరుస్తుండటంవల్ల ఈ అదను నిందితులకు చిక్కింది. వారు కానిస్టేబుల్‌ను కొట్టి పారిపోయారు.

పారిపోయిన 12 మంది విచారణలో వున్న ఖయిదీలు. వారిలో నలుగురిని పోలీసులు ఎలాగైతేనేం తిరిగి పట్టుకున్నారు.

ఈ సంఘటన సందర్భంగా ముగ్గురు పోలీసులను పట్టేండు చేశారు.

తెలుగు సభలు: గృహాలంకరణకై మంత్రి విజ్ఞప్తి

హైదరాబాదు, ఏప్రిల్ 8: 12వతేదీన ఇక్కడ ప్రారంభం కానున్న ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ఇళ్లను శోభాయమానంగా అలంకరించు కొనవలసిందిగా ప్రజలకు విద్యాశాఖమంత్రి, సభల నిర్వాహక అధ్యక్షులు శ్రీ మందర వెంకట కృష్ణారావు నేడు విజ్ఞప్తి చేశారు.

ప్రపంచ తెలుగు మహాసభలు జరుగడం తెలుగు జాతి చరిత్రలోనే అపూర్వమైన విషయమని అందువల్ల ఈ ఉగాదికి గల ప్రత్యేకతను పురస్కరించుకొని ఆ పండుగను మహోజ్వలంగా అర్థవంతంగా జరుపుకొనవలసిందని ఆయన కోరారు

గుజరాత్ ఇక్కట్ల నివారణకు మరో మార్గంలేకనే నిరశనదీక్ష: మొరార్జీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: దుర్భిక్షం వల్ల అష్టకష్టాలూ పడుతున్న గుజరాత్ ప్రజల విస్తృత సమస్యలను పరిష్కరించగలిగింది ప్రజా ప్రభుత్వం మాత్రమేనన్న నమ్మకం తమకు కలిగినందువల్లనే ఎన్నికలు డిమాండ్ చేస్తూ నిరశన దీక్షకు పూనుకోవాలని తాము నంకల్పించినట్లు పాత కాంగ్రెస్ నాయకుడు శ్రీ మొరార్జీ దేశాయ్ గత రాత్రి ప్రకటించారు.

'గుజరాత్‌లో పశువులు చస్తున్నాయి. మనుషులు మరణించటం సహించ లేను. అధికారులమీద నాకు ఫిర్యాదులు లేవు. వారు వారి పని చేస్తున్నారు. అయితే ప్రజలచే ఎన్నుకోబడిన మంత్రులే వారి అవసరాలను, సమస్యలనూ పూర్తిగా అర్థం చేసుకొని సత్వర చర్యలు తీసుకోగలరు' అని ఆయన పత్రికా వారితో అన్నారు.

'నాకు ఎవరి మీదా ద్వేషం లేదు. నేను నా పని చేస్తున్నాను. మరో మార్గం కనిపించకనే ఉపవాసానికి నిర్ణయించాను' అని ఆయన అన్నారు.

మొన్న ఉదయం నుండి తమ నివాసం వద్ద నిరశనదీక్ష ప్రారంభించిన శ్రీ దేశాయ్ నిన్న మధ్యాహ్నానికి రెండు పౌండ్ల బరువు కోల్పోయారు. అయితే ఆయన దృఢంగానే వున్నారు. మూలు నడకటంలో సహా తమ వాడుకలు పనులు తాము చేసుకున్నారు. సాయంత్రం ఆయన గృహంలో జరిగిన ప్రార్థన సమావేశానికి ప్రతిపక్ష నాయకులు, ప్రజలు పంపులు పోసారైనారు.

చాందినీచౌకవద్ద కమ్యూనిస్టేతర ప్రతిపక్ష కార్యకర్తలు అనేకులు మొరార్జీకి మద్దతుగా నిన్న 12 గంటలసేపు నిరశన దీక్ష పాటించారు.

నిరశనదీక్ష ప్రారంభించినప్పటి నుండీ యింతవరకూ ప్రధాని నుండి తమకే సందేశము రాలేదని శ్రీ దేశాయ్ విలేఖరులు ప్రశ్నలకు జవాబుగా చెప్పారు.

దుర్భిక్షం మధ్యలో ఎన్నికలు జరుపటం కష్టమని గుజరాత్ గవర్నర్ శరీన్ వెల్లడించిన అభిప్రాయాన్ని గురించి ప్రశ్నించగా ఏ రకపు విచారణలోనూ వ్రేలు పెట్టటం తమ కిష్టంలేదని, అయినా దేశంలోని ఏదో ఒక ప్రాంతంలో దుర్భిక్షంలేని సంవత్సరం ఏది వుందని శ్రీ దేశాయ్ అన్నారు.

భోగం మేళాల నిషేధానికి విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 8: వచ్చే శ్రీరామ నవమి ఉత్సవాలు, పూర్తిగానవుల్లో భోగం మేళాలు ఏర్పాటు చేయకుండా నిరోధించునట్లు పోలీసులకు ఆదేశాలు జారీ చేయవలసిందని, ఆంధ్రప్రదేశ్ కళావంతుల సంస్కరణ సంఘం కార్యదర్శి శ్రీ పి. కృష్ణ పూర్ణచంద్రరావు నేడిక్కడ ముఖ్యమంత్రికి సమర్పించిన వినతిపత్రంలో కోరారు.

ప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాలపై అధిష్ఠాన వర్గం ఆలోచనాసరళి

(ఆంధ్రపత్రిక విలేకరి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌లోని అసమ్మతి పార్టీయుల కార్యకలాపాలను అధిష్ఠాన వర్గం ఆంతగా పట్టించుకోవటం లేదనీ, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుకి మద్దతుగా కొనసాగించాలనే అభిలషిస్తున్నదనీ వినవచ్చింది.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు శనివారం ఉదయం ఇక్కడికి వచ్చారు ఆదివారం రాత్రి ప్రధానిని కలుసుకొన్నారు. అంతకుముందే కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దేవకాంత బారువాను కలుసుకొన్నారు.

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ పి. వి. నరసింహారావుల అనుచరులైన అసమ్మతి వర్గం కోరేటట్లయితే తెలంగాణ సమ్మతి వర్గంలోని ఎవరికైనా మంత్రివర్గంలో గానీ, ప్రదేశ్ కాంగ్రెస్‌లో గానీ స్థానం కల్గించగలమనీ, లేదా పార్టీలో వారి సవాలును ఎదుర్కొనటానికి సిద్ధమనీ కూడా ఆయన చెప్పారట.

అసమ్మతి వర్గం వారికి అవకాశం ఇచ్చేందుకు మంత్రి వర్గాన్ని పునః వ్యవస్థీకరించవలసిన ముఖ్య మంత్రికి సలహా ఇచ్చే ధోరణిలో అధిష్ఠాన వర్గం ఇప్పుడు లేదని అభిజ్ఞవర్గాలు చెప్పాయి. శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ నరసింహారావువర్గాలు వ్యక్తిహితంకావటం అధిష్ఠాన వర్గానికివచ్చలేదనీ,ఆరాండువర్గాలను వేరు చేయాలని వారి ప్రయత్నమనీ, అది పలిస్తే, అప్పుడు శ్రీ నరసింహారావు అనుచరులు మరికొందరుండికి స్థానమిస్తూ మంత్రివర్గాన్ని విస్తరించవలసిందిగా వారు శ్రీ వెంగళరావుకు సలహా ఇవ్వవచ్చునని తెలుస్తున్నది.

అంటే, ఒక్క శ్రీ నరసింహారావు వర్గంతో సర్దుబాటువల్ల రాష్ట్ర కాంగ్రెసుకు శాంతి సమకూరదనీ, శ్రీ బ్రహ్మానంద రెడ్డి వర్గంతో కూడా సర్దుబాటువల్లనే రాష్ట్రానికి రాజకీయ స్థిమితం, శాంతి అభిమతిస్తుందనీ ఇక్కడ వున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి వర్గం చిన్నదే అయినా సంవాయతీ రాజ్య సంస్థల మొదలైన వాటిలో వారికి ప్రాభవం చాలా వుందని పరి అభిప్రాయం

ఇటీవల శాసనసభకు జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ యతి రాజారావు పోటీలేకుండా ఎన్నిక అయినందుకు ప్రధాని, కాంగ్రెస్ అధ్యక్షుడు కూడా సంతోషం వెల్లడించినట్లు తెలిసింది. కాంగ్రెస్‌పార్టీకి ఆంధ్రప్రదేశ్ కంచుకోటగా ఉండాలనేభావాన్నికూడా వారు వ్యక్తంచేశారట.

శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభిస్తున్న ఉద్యమాలగురించి ప్రధాని శ్రీ వెంగళరావుని అడిగారనీ, ఆ ఉద్యమంవల్ల ప్రజలు ఆసక్తి చూపటంలేదనీ, అయినా పరిస్థితిని జాగ్రత్తగా పరిశీలించాలనీ ముఖ్యమంత్రి జవాబు చెప్పారనీ తెలిసింది.

ఏతావాతా, కొంతమంది పార్లమెంటు సభ్యులు కోరినటు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసును పునఃవ్యవస్థీకరించటం కూడా ఇప్పట్లో జరుగబోదని అభిజ్ఞవర్గాలు అంటున్నారు.

మరికొన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్ సంఘాలను వ్యవస్థీకరించే సమయంలో ఆంధ్ర కాంగ్రెస్ పునఃవ్యవస్థీకరణ కూడా జరిగేదే జరగవచ్చు.

ఇది ఇల్లాలుండగా తెలంగాణ ప్రదాతకి, అభివృద్ధిమండలి అధ్యక్షులు రాష్ట్రకాంగ్రెస్ పార్టీలో అసమ్మతి వర్గానికి చెందినవారు అయిన శ్రీ చరిటి జగన్నాథరావు మొన్న ఇక్కడికి వచ్చారు. ఆయన కాంగ్రెసు అధ్యక్షుణ్ణి, ఇంధనం మంత్రి శ్రీ కె.సి. పంత్‌ని కలుసుకొని రాష్ట్రకాంగ్రెసు వ్యవహారాలను వివరించి చెబుతున్నారు.

హైదరాబాద్, ఏప్రిల్ 8 : ఇక్కడ జరుగుతున్న అంతర రైల్వే హాకీ టోర్నీలో ఉత్తర రైల్వే, తూర్పు రైల్వే ఇద్దరు సెమి—ఫైనల్ దశకు చేరుకున్నాయి.

'డి' గ్రూపు మ్యాచ్‌లో ఇవాళ ఉత్తర రైల్వే పీపుల్, టోకోమోటివ్స్ ఎదు రొదురు పడగా చివరి విజయం పొందింది. 'డి' వర్గం టోర్నీలో తూర్పురైల్వేలు, దక్షిణ రైల్వేను 2—0 గోలులేదేతో ఓడించింది.

పాక్, చైనా వైఖరులదృష్ట్యా భారత రక్షణవ్యయం అధికంకాదు: స్వర్ణసింగ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: పాకిస్తాన్ తరిగి ఆయుధాలు సమకూర్చుకుంటున్నాయి, ఆ దేశానికి చైనాతోనూ, కొన్ని పశ్చిమదేశాలతోనూ గల సంబంధాలను దృష్టిలో ఉంచుకుంటే భారతదేశపు రక్షణ వ్యయం అంత ఎక్కువేమీ కాదనీ, నిజానికది చాలా సముచితస్థాయిలో ఉందని చెప్పవలసి వుంటుందనీ రక్షణమంత్రి శ్రీ స్వర్ణసింగ్ అన్నారు.

తమ శాఖకు సంబంధించిన పార్లమెంటరీ సంప్రదింపుల సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ సింగ్ చైనా, భారత్ ఎదుర్కొన్న శత్రువైఖరిని కొనసాగిస్తున్నదనీ, అంతేగాక మన పొరుగునగల పశ్చిమదేశాలు ఉద్రిక్త ప్రాంతంగా తయారైందనీ, మనం మన రక్షణ వ్యయాన్ని నిర్ణయించుకునేటప్పుడు ఈ రెండు విషయాలనూ గమనించవలసి వుంటుందనీ వివరించారు.

ఆర్థిక సరిమితులకు లోబడి రక్షణకు కేటాయించిన బడ్జెటరీ స్థానంలోను వీలైనంత ఎక్కువగా వినియోగించుకోవటం జరుగుతుందని ఆయన హామీ యిచ్చారు.

1975—76 కు రక్షణ వ్యయంలో రు.2274కోట్లుగా అంచనా వేయబడిందనీ, ఇది మన దేశపు జాతీయోత్పత్తిలో మూడు — నాలుగు శాతం మధ్య వుందనీ శ్రీ సింగ్ వివరించారు.

పెళ్లివారి ట్రక్కుకు ప్రమాదం

32 మందికి గాయాలు

అమరావతి, ఏప్రిల్ 8: పెండ్లి కూడా రుడు, పెండ్లి కుమార్తెతోసహా ఒక పెళ్లి వారి బృందాన్ని నాగపూర్ లేకుకు వస్తున్న ఒక ట్రక్కు, బుధవారం ఉదయం ఒక చెట్టుకు గుద్దుకున్నప్పుడు 32 మంది గాయపడ్డారు. వారిలో 19 మందికి తీవ్రమైన గాయాలు తగిలాయి. ఇక్కడికి సుమారు 38 కోలమీటర్ల దూరంలోవున్న శివగాన్‌వద్ద ఈ ప్రమాదం సంభవించినట్లు పోలీస్ వర్గాల కథనాన్ని బట్టి తెలియ వచ్చింది.

తీవ్రంగా గాయపడిన 19 మందిని యిక్కడి జనరల్ ఆస్పత్రికి చేర్చారు.

ట్రక్కు ముందు భాగం బాగా దెబ్బ తిన్నది.

ఈ ప్రమాదం సంగతి వినగానే పెండ్లి కూతురు తల్లి అదృష్టానికి పోయినట్లు తెలియ వచ్చింది.

ఖిమెర్ దళాలతో మంతనాలవార్త అసత్యం: బోరట్

వాంటెన్, ఏప్రిల్ 8: యుద్ధ విరమణ నిబంధనలు తెలుసుకునేందుకుగాను ఖిమెర్ దళాలతో తామ చర్చలు జరిపామంటూ వచ్చిన వార్తలను కంబోడియా ప్రధాని లాంగ్‌బోరెట్ నేడు ఖండించారు.

తాయ్ రాజధానిలోని శ్రీ లోరెట్ నేడిక్కడికి తిరిగి వచ్చారు.

తాయ్ విదేశాంగమంత్రి శ్రీ నిథెన్ దళాలతో తమ సమావేశాలు ఏర్పాటు చేశారని తాయ్ ప్రభుత్వం ఈ సమావేశానికావలసిన సదుపాయాలు చేసిందని ఇంతకు ముందు వార్తలు వచ్చినప్పుడు

దక్షిణ వియత్నామ్ అధ్యక్షుని భవనంపై బాంబులు: విమానదళాధికారి నిర్బంధం

సైగాన్, ఏప్రిల్ 8: ప్రభుత్వ యుద్ధ విమానం ఒకటి నేటి ఉదయం అధ్యక్ష భవనంపై రెండు బాంబులు వేసింది. వెంటనే నగరంలో కర్ఫ్యూ విధించారు. అధ్యక్షులు క్షేమంగానే వున్నట్లు వార్తలు అందాయి. అయితే ఆయన ఎక్కడ వున్నదీ తెలియలేదు.

ఏదయినా కుట్ర జరుగవచ్చునని నగరంలో హెచ్చరిక చేయబడింది. వీధులలో తిరుగవద్దని సైగాన్ రేడియో ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

సైనిక దళాల సంచారం గురించి ప్రధాన కార్యస్థానానికి తెలుపవలసిందిగా పోలీసులకు ఆదేశం ఇవ్వబడింది. అధ్యక్ష భవనం "ఇండిపెండెన్స్ ప్యాలెస్" పేరుగా మొదట ఒకసారి పూర్తిగా తిరిగిన ఆ విమానం రెండవసారి వచ్చినపుడు బాంబులు వేసింది. అధ్యక్ష భవనం వెనుకవైపువున్న సైనిక దళాల ప్రధానాధికారి కర్నల్ హోవాన్ క్యాం కార్యాలయంపై అవి పడాయి. ముగ్గురు మరణించారని, నలుగురు గాయపడ్డారని పోలీసు అధికారులు చెప్పారు.

రెండవసారి బాంబులు వేయుగానే విమానాన్ని కూల్చివేయడానికి శతఘ్నిదళం ఆ విమానాన్ని కూల్చివేయడానికి ప్రయత్నించినా సరిగా తెలియలేదు. సంఘటన సమయంలో అధ్యక్షులు భవనంలోనే వుండినట్లు విశ్వసనీయ వర్గాలవారు చెప్పారు.

థియు ప్రభుత్వం ఏమవుతుందోనన్నవూహాగానాలు ఎక్కువవుతున్నందున థియూ రాత్రులు రోజూ ఒకచోట గడుపుతున్నట్లు తెలిసింది.

అధ్యక్ష భవనం ఎదురుగా వున్న వీధులలో ఎవరినీ తిరగనివ్వకుండా పోలీసులు కట్టుదిట్టాలు చేశారు.

సాయుధశకటాలు భవనం ఆవరణలో రక్షణ స్థానాలకు చేరుకుని గురిపెట్టి సిద్ధంగా వున్నాయి. విమానాశ్రయంవద్ద హెచ్చరికలు చేయబడినవి.

అదనపు సైనిక బలాలను తమ భవనానికి పంపవలసిందిగా థియూ సమిష్టి దళాల సర్వ సేనానికి టెలిఫోన్ చేశారని సమాచారం తెలిసింది.

అమెరికన్లను వీధులలోతిరుగవద్దని అమెరికన్ రేడియో హెచ్చరించింది. తాజా సమాచారంకోసం అమెరికన్ రేడియో వినవలసిందిగా కోరింది.

ఈ సంఘటన జరిగిన పిదప అధికారులు [illegible] సేనాధికారి జనరల్ ఫామ్‌వుంగ్ తియన్‌గా అరెస్టు చేశారు. ఇతను అధ్యక్షుడు శ్రీథియూకాకు, మాజీ ప్రధాని గుయాన్ కావోకైకు విశ్వాస పాత్రుడే.

బాంబు దాడి జరిగిన మూడు గంటలకు అధ్యక్షులు థియూ రేడియో ద్వారా ప్రజలకు సందేశమిచ్చారు. తాము తమ కుటుంబం క్షేమంగానే వున్నామని, భవనంపై దాడి సైనిక కుట్ర కాదని, తమ ప్రభుత్వాన్ని పడగొట్టి రాజకీయ సంస్కారం సాధించ దలచిన కొంత మంది చేసిన పనేనని వివరించారు.

థియూ మాట్లాడిన మరి మూడు గంటలకు —అనగా. బాంబింగ్ జరిగిన తరువాత ఆరు గంటలకు కర్ఫ్యూ ఎత్తివేయబడింది. దాని, జనం ఎవరూ వీధుల్లోకి రాలేదు.

న్యూయార్క్ మార్కెట్

న్యూయార్క్, ఏప్రిల్ 8:

వోపెనింగు	43 02
క్లోజింగ్	43.22

300 విదేశీయ భక్తులు - హరేకృష్ణ ఉత్సవములు
ఉపదేశము
ఆచార్య శ్రీ ఎ. సి. భక్తివేదాంత స్వామి ప్రభుపద
— అమెరికన్ భక్తులచే కృష్ణలీల డ్యాన్స్ —
ఏప్రిల్ 10 నుండి 14 వరకు సా. 6-30 గం.
రెడ్డి హాస్టల్, అబిడ్స్, హైదరాబాదు.
— — — — అందరూ ఆహ్వానితులు — — — —



కావలెను

ఈ క్రింది వూళ్లలో ఆంధ్రపత్రిక, స్వతంత్ర వారపత్రిక, భారతి వారి అత్యంత ప్రాధాన్యతపై విక్రయించుకొనుటకు స్టూడెండ్లను కావలెను,

ఊరు	జిల్లా
రామాయంపేట	మెదక్
నరసాపురం	అదిలాబాద్

మేనేజరు,
ఆంధ్రపత్రిక,
హైదరాబాదు.

లైఫ్ ఇన్సురెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, (1956, లైఫ్ ఇన్సురెన్సు కార్పొరేషను చట్టంప్రకారం స్థాపింపబడినది)

హిందూస్థాన్ కోఆపరేటివ్ వారిచే శ్రీమతి కె. వెంకమ్మ జీనింపై జారీ చేయబడిన 71039175 నంబరు పాలసీ కనుబడకుండ పోయినట్లు నోటీసు దాఖలైనందు వలన ఈ నోటీసు ప్రకటించబడిన తేది లగాయతు ఒక వెలోగా ఎట్టి ఆక్షేపణలు మాకు దాఖలుకాని యెడల, సరెండరు నిలువ పరిష్కరింపబడును.

కె. వి. వై. శాస్త్రి, డివిజనల్ మేనేజరు.
హైదరాబాద్, తేది 8—4—75



VII అసిస్టెంటు జడ్జి సిటి సివిల్ కోర్టు, మద్రాసు

O. S. No. 3536 of 1974

అర్. సదివినాథన్ ... వాది
శ్రీ. కృష్ణారెడ్డి ... ప్రతివాది.

TO శ్రీ.కృష్ణారెడ్డి,నాగిరెడ్డిపల్లి గ్రామం, గోకులు పోస్టరైన్ పోస్టు, భువనగిరి తాలూకా, నల్గొండ జిల్లా. ఆం.ప్ర.

ఉ. 5007—25లు నీ నుండి రాబట్టు నిమిత్తం VII జడ్జి, సిటి సివిల్ కోర్టు,మద్రాసు నందు 29—4—75 ఉ. 11 గంటలకు దీ పోజరు నిమిత్తం వాయిదా అయివున్నది.

M/s. Ra. Renga & A. L. Natarajan,
Counsel for Plaintiff,
Madras, 2-4-1975.

III అడిషనల్ సబ్‌జడ్జి కోర్టులో కోయంబత్తూరు

Sc 59/75

కె. వంజియ్యచెట్టి దొరైస్వామి కోయంబత్తూరు ..... వాది V S.

మెస్సర్స్ గడ్డం లింగయ్య అండ్ సన్స్ క్లాత్ మర్చంట్సు, 3—4—139 టొబాకోబజార్, సికింద్రాబాద్ (ఆం.ప్ర.) ప్రతివాదులు

(కోర్టుఉత్తర్వుప్రకారముప్రతివాదులకుసమన్లు)

ప్రతివాదులైన మీకు చేనేత వీరలు సరఫరా చేసినందుకు రావలసియున్న బకాయి సొమ్ము విషయంలో వాది దాఖలు చేసిన సైదావా మీ హాజరు నిమిత్తము 25.4.75కు హాయిదా అయివున్నది. మీరు 25.4.75న కోర్టుకు హాజరుకాని యెడల మిమ్ములను ఎక్సుపార్టీ చేసి,మీనగర్నోలోనావిచారణజరుగును.

కె. కుట్టికృష్ణన్‌నాయర్,
వాదిరరపు వక్కీలు,
కోయంబత్తూరు, తేది 3—4—75.

నిడుదవోలు మున్సిపాలిటీ

టెండరు నోటీసు

Roc No. 610/75-A3

నిడదవోలు పురపాలక సంఘమునకు 1975—76 వ సం. రమునకు యీ దిగువ నుదహరించిన సామానులు వస్త్రాలు చేయుటకు సీలువేసిన టెండర్లు కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరుగారిచే గాని లేక వారి యధికారము పొందిన వారిచే గాని 30.4.75 తేది బుధవారము సాయంత్రం 4 గంటల వరకు తీసుకొనబడి అదే రోజు సాయంత్రము 4.30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరు కండిషన్లు మరియు షెడ్యూలు ఫారములు ఆఫీసు పని చేయు వేళలలో రు.5.00 మున్సిపల్ ట్రెజరీలో జమ చేసి 28.4.75 తేది సోమవారం 5 గంటల వరకు మాత్రమే పొందవలెను.

వ. నెం.	వివరములు కట్టవలసిన ధరావతుసొమ్ము
(1) పబ్లిక్ హెల్త్ సామానులు	రు.250
(2) స్పేషనరీ సామానులు	రు. 500
(3) H S.D.ఆయిల్ వగైరా	రు. 100
(4) కొబ్బరి నూనె	రు. 200
(5) 501 ½ బార్‌సోప్పు	రు. 100
(6) నైట్ సాయిల్ డ్రమ్ములు	రు. 250

(సం.)ఎన్.పి. సాంబశివనాయుడు,
స్పెషల్ ఆఫీసరు.

తెలుగు భాషా వికాసాన్ని తెలిపే ప్రదర్శనాలయం

హైదరాబాద్, ఏప్రిల్ 8: తెలుగు భాషా వికాసాన్ని తెలిపే ప్రదర్శనాలయాన్ని పబ్లిక్ గార్డెన్స్, రేస్ ఎక్జిబిషన్ గ్రౌండ్సులో ఏర్పాటు చేయడానికి అయిదు లక్షల రూ. లు వంచాలు వసూలు చేసేందుకు శ్రీ టోకన్ లాల్ కపాడియా అధ్యక్షతన ఒక సంఘం ఏర్పాటైనదని రెవిన్యూ మంత్రి శ్రీ నర్సారెడ్డి చెప్పారు.

హుస్సేన్ సాగర్ చెరువుకట్ట పైన తెలుగు కవుల విగ్రహాలు నెలకొల్పే ఏర్పాటు వెంటనే జరగడంలేదని మంత్రి అన్నారు. ప్రపంచ తెలుగు వారల చిహ్నంగా నూతన ఒకటి పూర కుంభం, ఏనుగులు ఇత్యాది చిహ్నాలతో ఏర్పాటు కానున్నదని శ్రీ నర్సారెడ్డి అన్నారు. ఇప్పటివరకు ప్రదర్శ లయం ఏర్పాటుకురెండు లక్షల రూ. ల వరకు వాగ్దానాలు జరిగాయనీ, స్థానికి యాభై వేలు కానలదని అన్నారు.

దేశ భాషలపై పరస్పర ప్రభావం

హిందీ, ఇతర భారతీయ భాషలు ప్రభావము తెలుగు పైన తెలుగు ప్రభావం ఆ భాషలపై ఎంతవరకు ఉన్నదీ నెల డి గాబరానికి ఏప్రిల్ 17 వతేదీన నాల్గు గంటలకేపు శ్రీ గ పాలరావు ఎక్కోటే అధ్యక్షతన ఒక పండితగోష్ఠి ప్రపంచ తెలుగు మహా సభల సందర్భంలో ఏర్పాటు చేయబడిన దని రెవిన్యూ మంత్రి శ్రీ పి. నర్సారెడ్డి ఇవాళ చెప్పారు.

—శ్రీ నర్సారెడ్డి ఇలా అన్నారు: తెలుగు తమిళ భాషల సంబంధాన్ని గూర్చి శ్రీ చల్లా రాధాకృష్ణ శర్మ, హిందీ, తెలుగు భాషల సంబంధాన్నిగూర్చి శ్రీ వేమూరి ఆంజనేయ శర్మ, తెలుగు మహారాష్ట్రుల సంబంధాన్ని గూర్చి శ్రీ బాలచంద్ర ఆసే మాట్లాడతారు.

ఒరిస్సా గవర్నరు శ్రీ అచ్యుత్ ఆలిబాస్ గోష్ఠిని ప్రారంభిస్తారు. తెలుగు—కన్నడభాషల సంబంధాన్ని గూర్చి శ్రీ హెచ్. వి. ఎస్.శాస్త్రి మాట్లాడుతారు. ఈ సందర్భంలో హిందీలో వ్యాస రచనల పంచిక ప్రకటింపబడుతుం దన్నారు. మళయాళం యోగుల గూర్చిగూడా గోష్ఠిలో ప్రసంగం ఉంటుంది. హిందీ—ఉర్దూల గూర్చి శ్రీ ఖ కృష్ణ మూర్తి గులాం యాజ్దానీ చూస్తున్నారు.

కలకడ గ్రామంలో హరిజన దినోత్సవం

వాయల్పాడు, ఏప్రిల్ 7: వాయల్పాడు సమితి ఆధ్వర్యంలో కలకడ గ్రామం మజారా లోటి హరిజనవాడలో హరిజన దినోత్సవం జరుపబడింది. ఈ సందర్భంలో మూడు వందల మంది హరిజనులకు ఉచిత వస్త్రదానం జరిగింది. సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. తిమ్మారెడ్డ వారికి వస్త్రాలను పంచి పెట్టారు.

ఈ సభకు వాయల్పాడు వ్యవసాయ మార్కెట్టు కమిటీ అధ్యక్షుడు శ్రీ పి. రెడ్డెప్పనాయుడు అధ్యక్షత వహించారు. కలకడ గ్రామపంచాయతి అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ రహమాన్ యువజన సంఘాధ్యక్షుడు శ్రీ అబ్దుల్ మునాఫ్, కార్యదర్శి శ్రీ ఇ. కృష్ణారెడ్డి గ్రామాభివృద్ధి అధికారి శ్రీ శివరామప్ప మహిళా, శిశు సంక్షేమ విస్తరణాధికారి ప్రభల్ల ముఖిగారు అతిథులకు స్వాగతం తెల్పారు.

సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. తిమ్మారెడ్డి, బి. డి వో. శ్రీ ఎస్. సుబ్బరాయ శర్మ, సహకార విస్తరణాధికారి శ్రీ సుబ్బన్న, బ్లాకు సహాయ పశుసంబంధ శాఖాధికారి శ్రీ కె. శ్రీరాములు ప్రభుత్వం హరిజనులకుచేస్తున్న సహాయాన్ని వివరించి దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కలకడ మాదిగపల్లె గ్రామస్థులు మంచినీటి సదుపాయం కలుగ చేయాలని కోరారు, సమితి అధ్యక్షుడు అందుకు హామీనిచ్చారు.

భారత్‌కు విదేశీహాకీ జట్లను ఆహ్వానించడానికి అనుమతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: ఇండియన్ హాకీ ఫెడరేషన్ స్వర్ణోత్సవాల సందర్భంగా నెదర్లాండ్స్, ఆస్ట్రేలియా, పాకిస్తాన్, స్పెయిన్ జర్మనీ, పోలాండ్, ఇంగ్లాండ్, న్యూజిలాండ్ మలేషియాల నుండి హాకీ జట్లను ఆహ్వానించడానికి ఫెడరేషన్‌కు ప్రభుత్వం అనుమతి నిచ్చింది.

విద్యాశాఖ ఉపమంత్రి శ్రీ అరవిందనేతన్ నేడు లోక్ సభలో ప్రాతమౌఖికంగా సమర్పించిన సమాధానంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఫెడరేషన్ యింతవరకు ప్రభుత్వము నుండి ఆరిక సహాయాన్ని కోరలేదని కూడా ఆయన తెలియజేశారు.

మహిళల పరిస్థితి మెరుగుపరచే చర్యలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: మహిళల పరిస్థితి మెరుగు పరచేందుకు తీసుకోవలసిన చర్యలు గురించి ప్రభుత్వము ఆలోచిస్తున్నదని, మగవారు చేసే పనితో సమానమైన పనిని చేసే ఆడవారికి జీతంలో సమానమైన జీతం అభి చేటు చూచేందుకు ప్రభుత్వం త్వరలోనే ఒకబిల్లు తెస్తుందని వ్యభిచార నిరోధక చట్టానికి సవరణలు తేవలసిందని విద్యాశాఖమంత్రి శ్రీ నూరుల్ హసన్ నేడు లోక్‌సభలో తెలియ జేశారు.

శ్రీ ఇంద్రజిత్ గుప్తకు సమాధానమిస్తూ ప్రజాతి కేంద్రాలు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలేగాక యీ అంతర్జాతీయ మహిళా సంవత్సరంలో స్త్రీలకు సంబంధించిన కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు కూడా చేపట్ట బడుతున్నవని ఆయన అన్నారు.

హైదరాబాద్ పంజాబీ సంఘం ఆదివారంనాడు జరిపిన 'వైశాఖీపర్వ్' ఉత్సవంలో పంజాబు ముఖ్యమంత్రి శ్రీ జయాల్‌సింగ్ (ఎడమనుంచి రెండవవారు) పాల్గొన్నారు. ఆ ఉత్సవంలో ప్రభుత్వ సంగీత వాద్య సాలశాల విద్యార్థులు 'శివపార్వతి' నృత్యం ప్రదర్శించారు.

విశాఖ ఉక్కుఫ్యాక్టరీతో పాటు మరి 650 ప్రాజెక్టులకు స్వస్తి

శ్రీ టి. నాగిరెడ్డి విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

గుంటూరు, ఏప్రిల్ 7: దేశంలో అత్యవసర పరిస్థితిని రద్దు చెయ్యకపోయినట్లయితే దేశానికి, ముఖ్యంగా మేధావులకు మరింత క్లిష్టస్థితి రాగలదని కమ్యూనిస్టు విప్లవ వర్గ నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి హెచ్చరించారు.

నిన్న సాయంకాలం యిక్కడి ఏకాదండయ్య వంతులుహాలులో డెమొక్రాటిక్ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యాన జరిగిన మేధావుల సభలో ఆయన ప్రసంగిస్తూ, ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని కల్పించి అత్యవసరచట్టాలను అమలు పరుస్తున్నదని, కేంద్రబడ్జెట్ ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని తయారు చేయబడినట్టిదే కాని జాత్యాభ్యుదయం ఆశించి రూపొందించబడినట్టిది కాదని అంటూ, కేంద్రం వారికి తుదకు విశాఖ ఉక్కు కర్మాగారానికి కేటాయించడానికి దాదాపు ఏమీ మిగలదన్నారు. అదీగాక ఆటువంటి 650 ప్రాజెక్టులకు స్వస్తి చెప్పారన్నారు.

బ్రిటిష్‌వారి హయాం నాటి చట్టాలనే కొత్తరూపంలో అమలు పరచారని, 1947 నుంచి నేటివరకు ఏదో ఒకరూపంలో 'రిప్రెషన్' జరుగుతూనే వున్నదని, తుదకు మొన్న విశాఖపట్టణంలో పార్వతీపురం కుట్రకేసులో కోర్టువద్ద బాలబాలికలను సయితం సోదాచెయ్యడం జరిగిందని అన్నారు. ఈ నాడు పోలీసులకు ప్రవేశంలేని ప్రదేశంలేదని అంటూ, అత్యవసర పరిస్థితి రద్దుకు మేధావులు సయితం ముందుకువచ్చి అంతర్జాతీయ సహకారం సాధించాలన్నారు.

ఈ సమావేశంలో తొలుత విద్యార్థి పి. దుర్గాప్రసాద్ స్వాగతం చెప్పారు. మరొక విద్యార్థి ఈశ్వరచౌదరి సభకు అధ్యక్షతవహించారు.

రవి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సి. వి.ఎస్. ధన్ ప్రసంగిస్తూ అత్యవసర పరిస్థితి నియమావళి క్రింద విప్లవ రచనలను నిషేధించిన ప్రభుత్వం బూతు సాహిత్యాన్ని ఎందుకు నిషేధించలేదని అడిగారు. ఏ సిద్ధాంతాలపైన షేక్‌అబ్దుల్లా, డాక్టర్ చెన్నారెడ్డిగారలకు పదవులు యిచ్చారని ప్రశ్నించారు. సంఘ విద్రోహులను చెండాడే చట్టం కూటికి, గుడ్డకు ఆందోళన చేసే అమాయకులపై ప్రయోగించరాదన్నారు.

గుంటూరు న్యాయవాద సంఘం అధ్యక్షుడు శ్రీ బీమవరపు సాంబిరెడ్డి ప్రసంగిస్తూ మన ప్రజా ప్రభుత్వం అహింసతో బయలుదేరి హింసాత్మక చర్యలకు దిగడం శోచనీయమన్నారు.

ఏడాది ఏడాదికి కరెన్సీ రద్దు

హిందూ కళాశాల ఆంగ్ల శాఖాధిపతి శ్రీ టి. వి. జి. కృష్ణమూర్తి మాట్లాడుతూ, మన జాతి నైతికంగా పునరుజ్జీవనం పొంది, ప్రతి ఒక్కరు ఇది మనదేశం, ప్రభుత్వం మనది అని భావించి తమ విధులను తాము నిర్వహించినప్పుడు అత్యవసర పరిస్థితి దానంతటదే పోతుందన్నారు.

మహమేదాని బెర్ట్రాండ్ రస్సెల్ మనుధైక ప్రభుత్వం గురించి వ్రాస్తూ అంతర్జాతీయ పోలీసు దళం, కరెన్సీ వుండాలని, ఏ దేశంలో అయినాసరే ఈ రోజు ముద్రించిన కరెన్సీ ఎచ్చే సంవత్సరం ఈ రోజుకు రద్దు అయిపోతుందని ప్రకటిస్తే ద్రవ్య సంబంధమైన అక్రమాలు తొలగిపోతాయని సందేశమిచ్చారని, మనదేశంలో యిప్పుడు ఇదిఅమలు పరిస్తే గుప్తధనం ఇత్యాధిపీడలు తొలగిపోతాయని అన్నారు. ప్రతిపక్షాలు ఏకమై ముక్తకంఠంతో ఎదిరించిఅత్యవసర పరిస్థితిని తొలగించలేరా ? అని ప్రశ్నించారు.

వరంగల్ పారిశ్రామిక వ్యవసాయ ప్రదర్శన ముగింపు

వరంగల్, ఏప్రిల్ 8: విద్యారంగంలో ఎజ్యుకేషన్ సంఘం వారు గణనీయమైన సేవచేశారని ఇటీ ల వరంగల్ పారిశ్రామిక వ్యవసాయ ప్రదర్శన ముగింపు సమావేశానికి ప్రధాన అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ వరంగల్ జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ బి. జనార్దనరెడ్డి అన్నారు.

ఈ సంఘం సమర్థవంతంగా కృషి చేస్తే తెలంగాణా ప్రాంతానికి మరో విశ్వవిద్యాలయాన్ని సాధించడం ఏమంత కష్టం కాదని ఆయన అన్నారు. ఈ సమస్యను ఈ ప్రాంతం శాసన సభ్యుడు గట్టిగా పట్టించుకుని కృషిచేయాలన్నారు. ఈ యేడాది ప్రదర్శన బాగానే జరిగినా, రాష్ట్రంలో వేర్వేరు ప్రదేశాల్లో చాలా ప్రదర్శనలు ఏర్పాటైన కారణాన ఎక్కువ మంది ఇందులో పాల్గొనానికి వీలు లేకపోవడం గమనార్హమన్నారు. హైదరాబాదులో అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన కన్నా ముందుగా నవంబరులో దీనిని ఏర్పాటు చేయడం బాగుంటుందని ఆయన సూచించారు.

వరంగల్ ఎజ్యుకేషన్ సంఘం కార్యదర్శి శ్రీ టి. కరన్‌సింగ్ నివేదిక సమర్పించారు. అందులో ఈ సంఘం చేస్తున్న సేవను వివరించి, దీనికి రు. 50 లక్షల స్థిరచరాస్తులున్నాయని, ఏటా ఇది సుమారు 11 సంస్థల మీద 24.9 లక్షలు ఖర్చు చేస్తోందని తెలియ చేశారు.

ఈ సందర్భంగా జరిగిన వక్తృత్వ పోటీలలో పాల్గొన్న వారికి బహుమతులు అందచేశారు. హనుమకొండ ప్రభుత్వ కళాశాల శ్రీ ఎస్. ఎస్. గుప్తా రోలింగుమెడ్డ గెలుచుకున్నది.

ప్రారంభంలో వరంగల్ ఎజ్యుకేషన్ సంఘాధ్యక్షులు శ్రీ ఎం. నరసింగరావు సభికులకు స్వాగతం చెపుతూ ఈ సంఘం గత 30 ఏళ్లుగా చేసిన సేవను వివరించారు ఉపాధ్యక్షుడు శ్రీ ఆర్. రామచంద్రరావు వందన సమర్పణ చేశారు.

బస్సు ప్రమాదం ఇద్దరి మృతి

విశాఖపట్నం, ఏప్రిల్ 8: సింహాచలం నుంచి విజయనగరం వెడుతున్న ఒక స్కూలు బస్సు మొన్న సాయంత్రం విజయనగరం సమీపాన ఒక చెట్టుకు గ్రుద్దుకోగా ఇద్దరు మరణించారు. డ్రయివరు సహా 67 మంది గాయపడ్డారు. వారిని విజయనగరం ఆసుపత్రిలో చేర్చారు. ఇద్దరి పరిస్థితిఆందోళనకరంగా వున్నది.

తెలుగు మహాసభకు మొదటి విదేశ ప్రతినిధి

హైదరాబాదు, ఏప్రిల్ 8: ప్రపంచతెలుగు మహాసభల్లో పాల్గొనడానికి మొదటి విదేశీ ప్రతినిధి ప్రొఫెసర్ శ్రీ ఎస్. వి రామారావు మొన్న సాయంత్రం ఇక్కడకు చేరుకున్నారు. అమెరికాలోని వెస్ట్ కెంటాగ్ విశ్వవిద్యాలయంలో ఆయన పని చేస్తున్నారు.

ఖమ్మం, ఏప్రిల్ 7: జిల్లా పరిషత్తు సర్వ సభ్య సంఘం లోయిన తనివారంనాడు సమావేశమై పరిషత్తు సభ్యుడు శ్రీ అక్కినేని నరసయ్య హఠాన్మరణంవల్ల విచారాన్ని వెలిబుచ్చింది. సభ కొండు నిమిషాలపాటు లవ్వనం పాటించింది. పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఆర్. భువన సుందరరెడ్డి ద్వారా శ్రీ నరసయ్య కుటుంబ సభ్యులకు సభ తన సానుభూతి సంతాపాలను తెలియజేసింది.

ఆనందమార్గ్ అవదూత ఆత్మహత్య కేసు

నలుగురునించి తులవిడుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: ఆనంద్ మార్గ్ అవధూత ఆచార్య దినేశ్వరానంద్‌ను ఆత్మహత్య చేసుకోవడానికి ప్రోత్సహించారనే కారణంపై ప్రాసిక్యూట్ చేయబడిన 6గురు నిందితులలో నలుగురిని నిర్దోషులుగా ప్రకటిస్తూ అదనపుజిల్లా సెషన్స్ జడ్జి శ్రీ ఎం. కె. భస్లీ, విన్న తీర్పు యిచ్చారు.

1973 మార్చిలో యిక్కడి పాత కోట ప్రాంతంలో ఆత్మహత్య చేసుకోవడానికి అవధూతను నిందితులు ప్రోత్సహించారన్న విషయాన్ని ప్రాసిక్యూషన్ రుజువు చేయలేక పోయిందని, అయితే నిందితులలో యిద్దరు బెయిలును ఉల్లంఘించి ఆ యాత్రే కేసుండా పారిపోయినందున వీరిద్దరూ నేరస్థులని కోర్టు అభిప్రాయపడుతున్నదని న్యాయమూర్తి అన్నారు.

నేరస్థులుగా కోర్టుచే నిర్ణయింప బడిన వారిలో కొలంబియా బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ టెలివిజన్ కెమెరామన్ సురేంద్ర మోహన్‌లాల్ ఒకరు, రెండవవ్యక్తి అవధూత్ ఆచార్య సంతోషానంద్.

యూనిట్ ట్రస్ట్

బొంబాయి, ఏప్రిల్ 8: యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా, యూనిట్ అమ్మకం, కొనుగోలు ధరలు ఇలా వున్నవి: రు. 10 -75. రు. 10 -45.

హుజూరాబాద్ సమితిలో పాల కేంద్రాలు

హుజూరాబాద్, ఏప్రిల్ 7 : హుజూరాబాద్ సంచాయతి సమితి నిన్నటి ఇటీవల సమితి అధ్యక్షుడు శ్రీధరి శాంతిరెడ్డి అధ్యక్షతన సమావేశమైంది. శ్రీ శాంతిరెడ్డి ప్రసంగిస్తూ, సమితి సాధించిన ప్రగతిని సమీక్షించారు. సమితిలోని అల్పాదాయ పాల సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయడమైనదనీ, వారంలోగా అని పనిచేయడం ప్రారంభిస్తాయనీ, హుజూరాబాద్ పట్టణ ప్రజలకు సరఫరా జరుగుతుందని ఆయన చెప్పారు.

సమితిలోని ప్రత్యేక అధికారుల సమీక్ష కార్యక్రమం క్రింద లక్ష రూపాయలు వసూలైందనీ, ఇకముందుకూడా నిబంధనలు తప్పకుండా వసూలు చేయాలని ఆయన అన్నారు. గ్రామ పంచాయతి సమితుల సమావేశాల్లో రాజకీయ, సైదాబాద్ గ్రామ పంచాయతీలు పదుల్నిటినీ పూర్తి నామకరణాలు చేశాయని ఆయన తెల్పారు.

సమితి వికాసాధికారి శ్రీ సుబ్బాచారి గ్రామ సేవక్ అక్టూబర్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ ఆర్.సుధీర్ రెడ్డి ప్రసంగించారు.

రాయలసీమ ట్రస్టుకు హరిజనుల విజ్ఞప్తి

అనంతపురం, ఏప్రిల్ 7: ఇటీవల అనంతపురం తాలూకా చిదేడ్లు పరిసర గ్రామాలకు చెందిన హరిజన మెరలగు దళిత వర్గాలవారు (శ్రీయులు కణ్ణూరి రంగా కార్యులు, విన్న లింగారెడ్డి, కె. సుబ్బారావు, మేకల నల్లప్ప నాయకత్వాన రాయలసీమ అభివృద్ధి ట్రస్ట్ వద్దకు వెళ్లారు. బావులు త్రవ్వించుకోవడానికి భూములు బాగుచేసుకోవడానికి, ఇళ్లు కట్టించుకోవడానికి సాయపడాలని వారు కోరారు. ట్రస్ట్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఆనీషెర్లర్ వారి విజ్ఞప్తులను, వ్యక్తిగత అర్జీలను ఆలకించుకుని వారికి సాయపడ్డలమని వాగ్దానం చేశారు.

33 రోజుల్లో షూటింగు ముగిసిన చిత్రం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 5: త్వరలో విడుదలకావలసున్న బ్లేజ్ఎంటర్‌ప్రయిజెస్‌వారి రెండవ హిందీ సాంఘిక చిత్రం షూటింగ్ ఇక్కడికి దగ్గరలోవున్న పోచంపల్లి గ్రామ పరిసరాలలో ముగిసింది.

షూటింగ్ 33 రోజులలోపేపూర్తి కావడం ఈ చిత్ర నిర్మాణంలో ఒక విశేషం.

ఈ చిత్రం దర్శకుడు శ్రీ శ్యామ్‌బెనగల్ నిన, ఉదయం ఇక్కడ హైదరాబాద్ ఫిలిం క్రిటిక్స్ సంఘం ఫ్లాట్‌ఫాం సమావేశంలో మాట్లాడుతూ, వరుసగా ఎల్లబిల్లాలో చాలాకాలం క్రితం జరిగిన ఒక సంఘటనను ఈ చిత్రానికి ఇతివృత్తంగా తీసుకున్నట్లు చెప్పారు.

ఈ చిత్రంలో హీరోగా ఏటీంచిన పూనా ఫిలిం ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ శ్రీ గిరీష్ కరాడ్ కూడా గోష్ఠిలో పాల్గొన్నారు. పూనా ఫిలిం ఇన్స్టిట్యూట్‌లో వివిధ విషయాలపై నేరు పేరున నిర్వహింపబడుతున్న కోర్సులు అప్పి ఏకీకృతంచేసి, ఒకే కోర్సు నడపాలని అనుకుంటున్నటు శ్రీ కరాడ్ చెప్పారు. ఎచ్చే యేటినుంచి ఈ మార్పు చేయాలనే ఆలోచన వున్నదనీ, ఒకే కోర్సులో అన్ని విషయాలపైన రెండేళ్ల పాటు బోధిస్తూ, మూడవ సంవత్సరం ఆయా అంశాలలో నేరుపేరుగా ప్రత్యేక శిక్షణ యేర్పాటుచేయడం తమ ఉద్దేశమని ఆయన అన్నారు.

ప్రారంభంలో ఫిలిం క్రిటిక్స్ సంఘాధ్యక్షుడు శ్రీ జి. యస్. వరదాచారి పరిచయ వాక్యాలు పలికారు.

పెళ్లికాని పెళ్లిలో కొత్త నటుడు

అదిరాజా ప్రొడక్షన్ వారు సమర్పిస్తున్న "పెళ్లికాని పెళ్లి" చిత్రంలో విలన్ పాత్రకు న్యాయకళాశాల విద్యార్థి కె. పి. అశోక్ కుమార్‌ను పరిచయం చేస్తున్నారు. 23 ఏళ్ల యువకుడు అశోక్‌కు రంగస్థల అనుభవం, నటనానుభవం లేవు. ప్రముఖ ఛాయాగ్రహణ దర్శకుడు శ్రీ వి. ఎస్. రెడ్డి దర్శకత్వంలో హైదరాబాదులో ఇప్పటికి ఆరు రీళ్లు చిత్రీకరణ జరిగింది. మొత్తం చిత్రాన్ని అవుట్‌డోర్‌లో పూర్తిచేయాలని నిర్మాత సంకల్పం. ఈ చిత్రంలో నటించే నటీనటులలో అశోక్ మినహా, ఇతరులంతా మద్రాసు ఫిలిం ఇన్స్టిట్యూట్‌లో శిక్షణ పొందినవారు.

ప్రపంచ తెలుగు మహాసభలలో సమ్మానింపబడే ప్రముఖ వ్యక్తులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 8: విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంలో వివిధ రంగాలలో కొందరు పెద్దలను సమ్మానించ దలచామని తెలిపారు. సంస్కృతులుగా, ఆంధ్ర పత్రిక, విశాలాంధ్ర పత్రికలకు సమ్మానం జరుగుతుందనీ, పత్రికా రచనలో మిగతావారికి వ్యక్తులుగా సమ్మానిస్తారన్నారు సమ్మానితులకు శాలువలు,ప్రశంసా పత్రాదికము లిస్తారని చెప్పారు.

సమ్మానింపబడే వ్యక్తుల—సంస్థల పేర్లు ఈవిధంగా వున్నవని సచివాలయంలో పత్రికలవారితో జరిపిన గోష్ఠిలో వారు తెలిపారు:

జాతీయ నాయకులు : — మాజీ రాష్ట్రపతులు శ్రీ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, శ్రీ వి.వి. గిరి, లోక్‌సభ మాజీ స్పీకర్లు శ్రీ ఎస్. అనంత శయనం అయ్యంగార్, శ్రీ నీలం సంజీవరెడ్డి, ఆచార్య రంగా, రైతు ఉద్యమము.

ఆంధ్రోద్యమ నాయకులు :— శ్రీయుతులు కడవ కోటిరెడ్డి, తెన్నేటి విశ్వనాథం, మందరపుల వరిసింగరావు, రావి నారాయణ రెడ్డి, కోటగిరి వెంకట కృష్ణారావు, జి. వి. పుల్లయ్య శాస్త్రి.

తెలుగు సాహిత్యం :— శ్రీయుతులు విశ్వనాథ సత్యనారాయణ, రాయప్రోలు సుబ్బారావు, దేవులపల్లి కృష్ణశాస్త్రి, రాళ్లపల్లి అనంత కృష్ణశర్మ, గడియారం వెంకట కృష్ణ శాస్త్రి, దీపాల పిచ్చయ్యశాస్త్రి, స్వామి శివశంకరులు, నాయని సుబ్బారావు, తుమ్మల సీతారామమూర్తి చౌదరి, గుడిపాటి వెంకటచలం, ఆచార్య నిడదవోలు వెంకటరావు, ఎన్. టి. జి. వరదాచార్యులు, గుండేరావు, హర్కారే, ఆచార్య గంటజోగి సోమయాజులు ఆచార్య దివాకర్ల వెంకటావధాని, శ్రీయుతులు నాయుమామిళ్ల వరదాచార్యులు పండిత గోపదేవ్, గడియారం రామకృష్ణశర్మ, కాళోజీ నారాయణరావు, కవ్వగంటల లక్ష్మణశాస్త్రి, శ్రీమతి పూటుకూరి లక్ష్మీ కాంతమ్మ డా. సి. నారాయణరెడ్డి, శ్రీయుతులుదాశరథి,ఆరుద్ర, సుధామహాసంగతులపద్మనాభుడుణశాస్త్రి, ఆవంత్స సోమసుందర్, డా. ఆరిపిరాలవిశ్వం, డా. పుల్ల పర్తి నాళాయిణి వాచస్పతులు, శ్రీయుతులు విశ్వనాథ నిశ్వం, బోయి భీమన్న, ఎస్. ఎం. పై. శాస్త్రి, (బొంబాయి) కొరుబ్బకృష్ణమాచార్యులు, ఆచార్య ఖండవల్లి, లక్ష్మీరంజనం, ఆచార్య బి. రామరాజు, ఆచార్య కె. వి. ఆర్. ఎలినింహం, శ్రీ పువ్వాడ శేషగిరిరావు, శ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి, ఆచార్య ఆత్రేయ.

భాషా పండితులు :— శ్రీ మోటూరి సత్యనారాయణ.

పత్రికా రచయిత :— ఆంధ్రపత్రిక, విశాలాంధ్ర, శ్రీ ఎం. చలపతిరావు, శ్రీ నార్ల వెంకటేశ్వరరావు శ్రీ పండితారాధ్యుల నాగేశ్వరరావు, శ్రీ గోలాశాస్త్రి శ్రీ ఇంద్రగంటి మృత్యుంజయం, (గోదావరి పత్రిక),నెల్లూరు.

గ్రంథాలయోద్యమము : —శ్రీ అయ్యంకి వెంకట రమణయ్య, శ్రీ కోడాటి నారాయణరావు, శ్రీ అబ్బూరి రామకృష్ణారావు శ్రీ పాతూరి నాగభూషణం.

చరిత్ర సంస్కృతి: — శ్రీ మామిడి పూడి వెంకట రంగయ్య డా. చేలుమూరి వెంకట రమణయ్య.

చిత్ర కళ : — శ్రీ చేమకూర సత్యనారాయణ, శ్రీ కొత్తా రామమోహన శాస్త్రి శ్రీ ఏ. పైడిరాజు, శ్రీ కృష్ణారెడ్డి (పారిస్) శ్రీ పి. టి. రెడ్డి శ్రీ హెచ్. వి. రాంగోపాల్ శ్రీ ఎస్. సంజీవదేవ్, శ్రీగుర్రంపల్లయ్య, శ్రీ ఎస్. వి. రామారావు, అమెరికా, శ్రీ కొండపల్లి శేషగిరిరావు, శ్రీ పి. ఆర్. రాజు, శ్రీ పి. ఎస్. ఎస్. సుబ్బాయమ్, శ్రీ కె. రాజయ్య శ్రీమతి దామెర

గంటల పంచాంగం

శ్రీ ఆనంద సం. ఫాల్గుణ బహుళ త్రయోదశి

శ్రీ ఆనందసం. ఫాల్గుణ బహుళ త్రయోదశి 1975 ఏప్రిల్ 9 బుధవారం బహుళ త్రయోదశి సా. 6—20, పూర్వా భాద్ర ర. 9—56, వర్జ్యం లేదు. 1975 ఏప్రిల్ 10 గురువారం బహుళ చతుర్దశి రా. 8—24, ఉత్తరా భాద్ర ర.12.29, వర్జ్యం.8.33 ల 10—19 కు.

ఆంధ్రపత్రిక

ఒరుశీయవి యొనరించిన
వరవర యుత్రీయము తన మనంబునకగు దా
నోరులకు నవి సేయుకునికి
వరాయణము పరమ ధర్మపథములకెల్లన్.
(మహాభారతము)

శ్రీ ఆనంద సం. ఫాల్గుణ బహుళ త్రయోదశి
బుధ వారం

వియత్నాం యుద్ధంలో అమెరికా జోక్యం

వియత్నాం యుద్ధంలో అమెరికా సైనికంగా ప్రత్యక్ష జోక్యం కల్పించుకునే విషయమై ఇప్పుడు శ్రద్ధగా ఆలోచిస్తున్నదని అమెరికా సైన్యాధ్యక్షవర్గం ప్రధానాధికారి జనరల్ బ్రవున్ మొన్న జకార్తాలో చెప్పడాన్నిబట్టి చూస్తే కాంబోడియా యుద్ధప్రభావం అమెరికాపై బాగా పని చేస్తున్నట్లే కనిపిస్తున్నది. కాంబోడియా దాదాపు కమ్యూనిస్టుల పాదాక్రాంతమైపోవడం వల్ల, దక్షిణ వియత్నాంకు కూడా అదే దుర్గతి సంప్రాప్తించకుండా చూడాలని అమెరికా ఆదుర్దా పడడం సహజం. అధ్యక్షుడు శ్రీ గెరాల్డ్ ఫోర్డ్ ఈ మధ్య శాంటియాగోనుంచి ఒక పత్రికా ప్రకటన చేస్తూ— ఏమైనా సరే దక్షిణ వియత్నాం, కాంబోడియాలను కమ్యూనిస్టుల వశం కానివ్వబోము అని స్పష్టం చేయడంకూడా ఈ సందర్భంలో గమనార్హం. అమెరికా ఆదుర్దాకు కారణం, దక్షిణ వియత్నాం ఏమైపోతుందనేదికాదు—దక్షిణవియత్నాం గనుక కమ్యూనిస్టుల వశమైపోతే, దాని ప్రభావం నాటోరాజ్యాలు పైన విశేషించి ఆసియాలో, అమెరికాను నమ్ముకునివున్న థాయ్‌లాండ్, ఫిలిప్పీన్‌లపై తప్పకుండా వుంటుందని, తమ నాయకత్వానికి, పలుకుబడికి దెబ్బ తగులుతుందని అమెరికా భయం.

అయితే, వియత్నాం యుద్ధంలో అమెరికా ప్రత్యక్షంగా జోక్యం కల్పించుకోవాలని అనుకున్నా, అది ఎంతమటుకు చేయగలదన్నది సందేహాస్పదం. రెండు దశాబ్దాలకు పైగా వియత్నాం యుద్ధంలో పాల్గొని, కొన్ని వందల కోట్ల డాలర్లు దండుగపడటమేగాక, 50 వేల సైనికులనుకూడా బలి యివ్వవలసివచ్చిన స్థితిలో, మళ్లీ సైనిక జోక్యాన్ని అమెరికన్ ప్రజలు సహించరన్నది స్పష్టం. అదీగాక వియత్నాంకు సైన్యాలను పంపాలంటే ముందుగా అమెరికన్ కాంగ్రెస్ అనుమతి పొందనిదే ప్రభుత్వం ఆ పని చెయ్యరాదన్న నిషేధంకూడావున్నది. అటువంటప్పుడు ప్రత్యక్ష జోక్యం గురించి అమెరికా శ్రద్ధగా ఆలోచిస్తున్నదంటే-ఆ జోక్యంయొక్క స్వరూపం, స్వభావం ఎలా వుంటుందో తెలియదు. సప్తమనౌకాదళాన్ని సన్నద్ధం చేయడంగానీ వియత్నాంప్రాంతానికి తరలిస్తున్నామని చెప్పడంగాని సైనికజోక్యం ప్రారంభానికి నిదర్శనం కాదు. అయినా ఒకవేళ అమెరికా ప్రభుత్వం కాంగ్రెస్‌ను ఒప్పించిగాని, లేదా మరేదైనా పరోక్షపద్ధతిలోగాని, సైనిక జోక్యానికి పాల్పడితే, ఈ దశలో సాధించగలిగిందికూడా ఏమీ కనిపించదు. దక్షిణ వియత్నాంలో మూడింట రెండువంతులు విమోచన సైన్యాల అదీనంలోకి పోయింది. హ్యూడాంగ్ మొదలైన ప్రధాన నగరాలు, పెద్ద సైనిక స్థావరాలు కోల్పోవడం కూడా జరిగింది. దక్షిణ వియత్నాం సైనికుల స్థైర్యం పూర్తిగా దిగజారిన స్థితిలో ఇప్పుడు అమెరికా యుద్ధంలోకి దిగినా వెంటనే పరిస్థితి మారిపోతుందని, విమోచన సైన్యాలు భయపడి పారిపోతాయనిలనుకోవడం కల్ల. పైగా, రష్యా చైనాల మద్దతుతో సాగుతున్న యుద్ధం మరింత ముమ్మరమయే ప్రమాదం వుంటుంది. ప్రత్యక్షజోక్యం తగదు సుమా అని అమెరికాకు రష్యా చేసిన హెచ్చరిక అర్థం ఇదే.

ఇప్పుడు అమెరికా చేయవలసింది ప్రత్యక్ష సైనిక జోక్యం ఆలోచనకన్నా చర్చలద్వారా ఈ సంక్షోభానికి పరిష్కారాన్ని సాధించడమే. ఉత్తర వియత్నాం విప్లవ సైన్యం, తాత్కాలిక విప్లవప్రభుత్వము కూడా దక్షిణవియత్నాం ప్రభుత్వంతో చర్చలకు సిద్ధంగా వున్నట్లు తెలుస్తున్నది. అయితే, థియూకు వియత్నాం ప్రజలలోగాని ఆళారికి సైన్యంలోగాని ఏమాత్రం ప్రతిష్ట లేదన్నది స్పష్టం. ఇప్పటికి రెండుసార్లు ఆయనపై జరిగిన తిరుగుబాటు యత్నాలే ఇందుకు తార్కాణం. వివిధ ప్రతిపక్షాల నాయకులు, మతాధిపతులుకూడా థియూను వెంటనే తొలగించి విమోచన దళాలతో వెంటనే సంప్రదింపులు ప్రారంభించాలని కోరుతున్నారు. అప్రతిష్టపాలైన వారు అధికారంలో కొనసాగడానికి సహాయపడితే కంబోడియాలో ఏమైందో అమెరికాకు తెలిసివచ్చింది. దక్షిణ వియత్నాంకు అటువంటి విపత్తు సంభవించకుండావుండాలంటే అమెరికా తన పలుకుబడిని ఉపయోగించి ఇప్పటికైనా థియూ వైదొలగేట్లుచేయడం అవసరం. రాజకీయ పరిష్కార ప్రయత్నానికి మార్గం కూడా సుకరం అవుతుంది.

రాష్ట్ర జనసంఘ్ కోర్కెల దినం

హైదరాబాద్, ఏప్రిల్ 7: భారతీయ జనసంఘ్ ఆంధ్రప్రదేశ్ విభాగం కార్యకర్తలు నిన్న కోర్కెల దినం సందర్భంలో ఆర్. టి. సి. కాలనీలో సమావేశమయ్యారు. సమావేశానికి పట్టణ కార్యవర్గ సభ్యుడు శ్రీ బి. ఎస్. నాగరజయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ నాగరాజయ్య ప్రసంగిస్తూ, అంతరంగిక భద్రతాచట్టం, రక్షణ నిబంధనలు, తదితర రాజకీయ చట్టాలు, నిర్బంధాల విధింపుకు ప్రభుత్వం వాడుతున్న అధికారాలు దుర్వినియోగం చేయబడుతున్నాయని అన్నారు. ఇప్పుడు అత్యవసర పరిస్థితికాని ఈ చట్టాలను కొనసాగించాల్సిన అవసరంకాని లేదని, అందువల్ల ఈ నిర్బంధాలను వెంటనే తొలగించాలని ఆయన చెప్పారు. ముఖ్య విషయాలపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తమ దృక్పథాన్ని సమీక్షించుకుని—అవినీతి, బంధుప్రీతి, ధరల పెరుగుదల అరికట్టబడేట్లు చూడాలని ఆయన కోరారు. ఈ విషయాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజా క్షేమానికి, దేశక్షేమానికి వారు శక్తి వంచన లేకుండా పాటుపడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యక్షుడు శ్రీ జయరాం శర్మ వందన సమర్పణ కావించారు.

డోనేకల్‌లో హరిజన దినోత్సవం

అనంతపురం, ఏప్రిల్ 8: ఉరవకొండ పంచాయితీ సమితిలోని డోనేకల్ గ్రామంలో ఇటీవల హరిజన దినోత్సవం జరుపబడింది, సర్పంచ్ శ్రీ శివన్న గౌడ్ అధ్యక్షత వహించారు.

బ్లాక్ ప్రజా సంబంధాల సహాయాధికారి (శ్రీ జె. ఎస్. గోపాలకృష్ణ, విస్తరణాధికారి (సహకారం) శ్రీ రామచంద్రయ్య, విస్తరణాధికారి (పంచాయితీలు) శ్రీ మోహన్‌రావు నాయుడు, విస్తరణాధికారి (మహిళలు శిశు సంక్షేమం) శ్రీమతి వై. సరస్వతీబాయి హరిజన దినోత్సవ ప్రాముఖ్యతను గురించి ప్రసంగించారు.

అత్యంత పరిశుభ్రంగా ఉంచబడిన ఇంటికి, ఆరోగ్యంగా ఉన్న శిశువులకు, తదితర విజేతలకు శ్రీ శివన్న గౌడ్ బహుమతులు పంచిపెట్టారు,

గ్రామాభివృద్ధి అధికారి (శ్రీ కృష్ణారెడ్డి వందన సమర్పణ కావించారు. (స్వ. వి.)

పెట్రోలు ధరల సమస్య-ఒక పరిశీలన-3

సాధారణంగా ఏ వస్తువుకైనా సరే అవసరాలు గిరాకీ, సరఫరాలను బట్టి ధర నిర్ణయం అవుతుంది. పెట్రోలు వంటి వస్తువుల భూగర్భంలో నిక్షిప్తమైన కారణం చేత దాని సరఫరా నూరు పాళ పాలవారిదాకా లేదు. కేవలం మనం నిర్ణయించుకొన గలిగింది, సంవత్సరానికి ఎంత చేయాలి ఉత్పత్తి చేయగలరో అన్నది మాత్రమే. ఈ చేయి పెరిగితే ప్రపంచంలోని పెట్రోలు నిలువలు కొద్ది సంవత్సరాలలో కరిగిపోతాయి. తక్కువ చేయగా నుండినూనె త్రవ్వితీస్తే గనులు మరి కొన్ని సంవత్సరాలు పని కిడిలో వుంటాయి. సముద్ర తీర ప్రాంతాలలో గనుల కోసం అన్వేషణ కొనసాగుతున్నది. కానీ యింకా సత్వర ఫలితాలు కనబడడం లేదు. ఈ అన్వేషణ కూడా విపరీతమైన ఖర్చుతో కూడుకొని అన్ని దేశాలకూ అందుబాటులో లేదు. పశ్చిమ పైపు అమెరికా, యూరపు వంటి పారిశ్రామిక దేశాలలోనే గాక అభివృద్ధి పథకాలు, ప్రణాళికలు అమలు జరుపుకుంటున్న వెనుకబడిన దేశాలలో కూడా పెట్రోలు అవసరాలు నానాటికీ పెరిగిపోతున్నాయి. ఈ విధంగా ఒక పైపు అనిశ్చితమైన సరఫరా, పెరిగిపోతున్న గిరాకీ గల ఏ వస్తువు పైనా ధర పెరగడం సహజం, సాధారణ వ్యాపార సూత్రం. కానీ విచిత్రమేమిటంటే 1951 లో బారెలు 1.10 డాలర్ల ధర గల ముడినూనె 1973 వరకూ కూడా అదే ధరలో వున్నది. ప్రపంచంలో ఏ వస్తువుయొక్క ధర కూడా యీ ఇరవై సంవత్సరాలలో అంతస్థిరంగా నిలవలేదు. ఇందుకు కారణం ముఖ్యంగా, అమెరికన్, యూరోపియన్ ఆయిల్ కంపెనీల విధానాలే. వారు నూనె గనులున్న దేశాల ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాల ప్రకారం, శుద్ధి చేయబడిన పెట్రోలియం, ధరలలో నిర్ణీత శాతం ప్రకారం రాయల్టీలు చెల్లించారు. ధరలు పెరిగితే రాయల్టీలు పెరుగుతాయి. పైగా తమ దేశాలలో వినియోగదారుల అవసరాలకు దెబ్బతగులు తుంది. అందువేత కంపెనీలన్నీ కూడా ముడినూనె ధరను అత్యంత స్వల్ప స్థాయిలో ఉంచారు. కేవలం ముడినూనె, అందువలన అభించే ఆదాయమూ తప్ప మరే యితర వనరులూ లేని అరబ్ దేశాలకు యీ ధరల విధానం వలన ఎంతో నష్టం వాటిల్లింది. నూనె గనులు కూడా కొన్ని సంవత్సరాలలో ఎండిపోక తప్పదు. అటువంటప్పుడు మన్నాయంగా కొన్ని యింధనాలను కనుగొనడం. రెండవది పెట్రోలు ధరలు పెంచి గిరాకీని అదుపులోనికి తీసుకురావడం. ఈ రెంటినీ కొంచెం వివరంగా పరిశీలిద్దాం. పెట్రోలుకు ప్రత్యామ్నాయ పదార్థాలకోసం కొన్ని సంవత్సరాల క్రిందటనే పరిశోధనలు ప్రారంభమయ్యాయి. కానీ ఆంతర్జాతీయ (లేక బహు జాతీయ) పెట్రోలు కంపెనీలు తమ వ్యాపారానికి దెబ్బ కలుగు తుందన్న భయంతో ఆ ప్రయత్నాలు కొనసాగకుండా అడ్డుపడ్డాయి. బొగ్గు, కలప వంటి యింధనాలు పాతబడ్డాయి. అత్యధిక పరిమాణంలో వాడితేనప్ప తగినంత శక్తి ఉద్భవించదు. ఇది ఖర్చుతో కూడిన పని. అంటే పెట్రోలు, యితర నూనెలు వాడుకంలోకి వచ్చాయి. అణుశక్తి యుగం అంటూ పెద్దపెట్టున రాలేదు. అయితే నియం రేడియం వంటి అణు ఎదార్థాలు కూడా పెద్దపెట్టున అభించడం లేదు. పైగా వీటిని విస్తృతంగా వాడటం ప్రమాదంతో కూడిన పని. అంతే గాక యిప్పుడున్న పరిశ్రమల యంత్రాలు డిజైన్లు అన్నీ మార్చి వేస్తేనే తప్ప అణుశక్తి వాడటం జరుగదు. అది అసాధ్యం అణుశక్తితో విద్యుచ్ఛక్తితో విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసి దాని సహాయంతో కొంత వరకు పని గడుపు కొనవచ్చును. స్థిరమైన యంత్రాల వరకూ యిది ఉపకరిస్తుంది. కాని కార్లు, బస్సులు వంటి చలన యంత్రాల సమస్య చాలా వరకు అలాగే ఉండిపోతుంది.

(ఇంకా వుంది)

(రెండవ వ్యాసం 6—వ తేది పత్రికలో ప్రచురితమైంది.)

శ్రీ విష్ణుభట్ల శ్రీరామచంద్ర

దీపం ఉండగానే యిల్లు చక్కబెట్టుకుని దొరణిలో పారబాటు లేదేమో! 1951 నుంచీ యీ నాటివరకూ ఉత్పత్తి చేసి, వినియోగం లోని తెచ్చినంత, 1951 వరకూ అంతకుపూర్వపు సంవత్సరాలన్నీ కలిపినా జరుగలేదు. రాబోయే పది సంవత్సరాలలోనూ క్రిందటి పాతిక సంవత్సరాల మొత్తం కంటే ఎక్కువ నూనె, పెట్రోలియంయొక్క అవసరానికి పదార్థాల అవసరం కలుగు తుందని అంచన. ఈ వినియోగపు రేటున ప్రపంచంలోని యిప్పుడు కనుగొన్న, కనుగొనబోయే గనుల ఉత్పత్తి అంతా మరు నాలుగు దశాబ్దాలకంటే ఎక్కువ కాలం ఉండదు. దీనిని నివారించాలంటే రెండే రెండు పద్ధతులున్నాయి. ఒకటి పెట్రోలుకు ప్రత్యామ్నాయంగా కొన్ని యింధనాలను కనుగొనడం. రెండవది పెట్రోలు ధరలు పెంచి గిరాకీని అదుపులోనికి తీసుకురావడం. ఈ రెంటినీ కొంచెం వివరంగా పరిశీలిద్దాం. పెట్రోలుకు ప్రత్యామ్నాయ పదార్థాలకోసం కొన్ని సంవత్సరాల క్రిందటనే పరిశోధనలు ప్రారంభమయ్యాయి. కానీ ఆంతర్జాతీయ (లేక బహు జాతీయ) పెట్రోలు కంపెనీలు తమ వ్యాపారానికి దెబ్బ కలుగు తుందన్న భయంతో ఆ ప్రయత్నాలు కొనసాగకుండా అడ్డుపడ్డాయి. బొగ్గు, కలప వంటి యింధనాలు పాతబడ్డాయి. అత్యధిక పరిమాణంలో వాడితేనప్ప తగినంత శక్తి ఉద్భవించదు. ఇది ఖర్చుతో కూడిన పని. అంటే పెట్రోలు, యితర నూనెలు వాడుకంలోకి వచ్చాయి. అణుశక్తి యుగం అంటూ పెద్దపెట్టున రాలేదు. అయితే నియం రేడియం వంటి అణు ఎదార్థాలు కూడా పెద్దపెట్టున అభించడం లేదు. పైగా వీటిని విస్తృతంగా వాడటం ప్రమాదంతో కూడిన పని. అంతే గాక యిప్పుడున్న పరిశ్రమల యంత్రాలు డిజైన్లు అన్నీ మార్చి వేస్తేనే తప్ప అణుశక్తి వాడటం జరుగదు. అది అసాధ్యం అణుశక్తితో విద్యుచ్ఛక్తితో విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసి దాని సహాయంతో కొంత వరకు పని గడుపు కొనవచ్చును. స్థిరమైన యంత్రాల వరకూ యిది ఉపకరిస్తుంది. కాని కార్లు, బస్సులు వంటి చలన యంత్రాల సమస్య చాలా వరకు అలాగే ఉండిపోతుంది.

(ఇంకా వుంది)

(రెండవ వ్యాసం 6—వ తేది పత్రికలో ప్రచురితమైంది.)

ఒంగోలులో పాలశీతల కేంద్రం: మంత్రి శ్రీ రంగారెడ్డి ప్రారంభోత్సవం

ఒంగోలు, ఏప్రిల్ 7: ఒంగోలులో పాలశీతల (చిల్లింగ్) కేంద్రాభివృద్ధి ఆర్థిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డి నేడు ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రాజెక్టుకు సివిల్ పనుల్తోసహా, యంత్ర సామగ్రికి అయిన వ్యయంతోసహా మొత్తం అయిన ఖర్చు రు. 11 లక్షలు.

ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ చెయిర్మెన్ శ్రీ టి. వి. రెడ్డి సభ్యులకు స్వాగతం చెప్పారు. ప్రకాశం జిల్లాలో యిది మొదటి పాలశీతల కేంద్రం అని ఆయన పేర్కొన్నారు. క్రిందటి ఏడాది రు. 10 కోట్ల రూపాయల విలువైన పాలను పశ్చిమ టూళ్లలో కొనుగోలుచేసి, పట్టణాలలో సరఫరా చేయడం జరిగిందని అన్నారు. వచ్చే ఏడాదికి గ్రామాలలో రు. 50 కోట్ల విలువైన పాలు కొనుగోలు చేస్తారు. జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. నారాయణన్, జిల్లా పరిషత్ చెయిర్మెన్ శ్రీ ఎమ్. భాస్కరరెడ్డి, పశుగణాభివృద్ధి శాఖ డైరెక్టరు డాక్టరు పిరాజి కూడా మాట్లాడారు.

ఒంగోలుజాతి పశు సంపద శ్రేష్ఠతను యీ జిల్లా ప్రజలు మరువరాదనీ, యీ జాతిని సంరక్షించుకోవాలనీ, పశుగణాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ ఎస్. వెంకట రావు రెడ్డి సూచించారు. హార్కాపురంలో పాలశీతల కేంద్రాలను (కూలింగ్ సెంటర్స్) నెలకొల్పటం జరుగుతుందని కూడా ఆయన చెప్పారు. రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి కార్పొరేషన్ లక్ష్యాన సత్రాలలాగ నిర్వహించబడరాదనీ, పేదలకు, సేవ చేసే విధంగా నిర్వహించబడాలనీ ఆర్థికమంత్రి శ్రీ రంగారెడ్డి సూచించారు. పేదలకు సేవ చేయగలిగితే కార్పొరేషన్‌కు క్షేమం వచ్చినా వారు విచారించమని అన్నారు.

మేనేజింగ్ డైరెక్టరు శ్రీ కె. వి. ఎస్. సూర్యనారాయణ వందన సమర్పణ చేశారు.

అణిచివేత వ్యతిరేక దినం పాటింపు

కర్నూలు, ఏప్రిల్ 8: అణచివేత వ్యతిరేక దినం సందర్భంలో నందికొట్కూరులో అడ్వకేటు శ్రీ శంకర రెడ్డి అధ్యక్షతన ఒక బహిరంగ సభ జరిగింది.

జిల్లా జనసంఘ్ అధ్యక్షుడు శ్రీ పి. సుబ్బిరామిరెడ్డి ప్రసంగిస్తూ అత్యవసర పరిస్థితికి సంబంధించిన చర్యలను తక్షణం ఉపసంహరించడం అవసరమని, నిజానికి అవి దేశంలోని అభ్యుదయ ఉద్యమాలను అణిచివేయడానికి, కాంగ్రెసు పార్టీ ప్రయోజనాలను కాపాడటానికి ఉపయోగింపబడుతున్నాయని అన్నారు. స్వ. వి.)

శ్రీ కాకుళంలో శ్రీ ఎం. ఆర్. కు సన్మానం

శ్రీకాకుళం, ఏప్రిల్ 7: శ్రీకాకుళం ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. అప్పారావును సత్కరించారు.

పంచాయతీరాజ్య శాఖమంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసు అధ్యక్షత వహించారు.

ప్రిన్సిపాల్ శ్రీ రామకృష్ణ రావు సరిచయ వాక్యాలు పలికారు. శ్రీకాకుళంలో పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రాన్ని మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని, యు. జి. సి. మంత్రి అభినందించారు. కేంద్రం నెలకొల్పడంలో ప్రభుత్వం సహకరిస్తుందని మంత్రి చెప్పారు. (స్వ. వి.)

పాఠకులకు మనవి

మా వూరి సమస్య శీర్షికకు తమ తమ వూళ్ళ సమస్యలు వ్రాసేవారు పోస్టుకార్డులమీద మాత్రమే వ్రాసి పంపాలని కోరుతున్నాము. ఇంకే విధంగా పంపినవాటిని గమనించడం జరగదు. —సం.

తిరుపతి మ్యూజియము

ఆర్యా! 1950 సం.లో తిరుపతి దేవస్థానంవారు శ్రీ వేటూరి. ప్రభాకర శాస్త్రిగారి పోత్సాహమువలన ఒక మ్యూజియమును తిరుపతిలో నెలకొల్పుట జరిగినది. శ్రీ శాస్త్రిగారు అ మ్యూజియము నకై అపూర్వమైన ప్రాచీన శిలా శిల్ప ఖండములనేగాక, పదకవితా పితామహుడైన అన్నమాచార్యుల సంకీర్తనలు గల రాగిరేకులు, సర్వ పరిచియంచిన కీర్తనలు గల శిలలు, ఇవే గాక బందరు నుంచి శ్రీమట్టూరి. కృష్ణారావు, కోట సుబ్బారావు గారు సేకరించియుంచిన అపూర్వ వస్తుసంచయము బ్రహ్మ (ఎయత్నము సంపాదించి తెచ్చిరి. ప్రథమ ప్రభుత్వ ఆస్థాన కవిపర్యుర్యైన తెళ్లపిల్ల వెంకటశాస్త్రి గారికి ప్రభుత్వ మిచ్చిన ఆస్థాన కవి గౌరవ చిహ్నములైన పతకములు, సన్నదులు శాలువలు, వారు ఉపయోగించిన రుద్రాక్షమాల పాదరక్షలు వస్త్రపు కారు వగైరాలు ఇంకా ఇతర స్థలములు నుండి అనేక వస్తుసంచయము సంపాదించి శాశ్వతముగా తిరుపతియందు ఈ ప్రదర్శనశాలను నెలకొల్పగోరి వారుండగానే దీనిని ప్రారంభింప జేసిరి. ఈ వస్తుసంచయము తెలుగువారి వెలుగు చెన్నులకు, చూచువారికి ఆనందమును గొల్పగలదని ప్రపంచ తెలుగు మహాసభ కార్యకర్తలు ఇందుకు పూనుకోగలరని ఆశిస్తున్నాను.

వేటూరి శంకరశాస్త్రి,
ముక్కాల.

ఆకేశలు

ప్రయత్నమునవే వారు ఆరోగ్యమును కోర్చోయి. దివంగతులగుటయు తటస్థించినది. వారి తదనంతరము కొంత కాలము ప్రదర్శన శాల తెరచి యుండెడిది కాని ప్రస్తుతము అది యూనివర్శిటీ వారి అధీనమునుండి, తెలుగు చూచుట మానుకొని, ప్రాచ్య పరిశోధనశాల యందు ఒక గదిలో బంధింపబడి యున్నది. శ్రీ శాస్త్రిగారియు, అప్పటి డైరెక్టరు శేషాచలస్వామి గారియు, ముట్నూరి కృష్ణారావు గారియు చాయా చిత్రములు ఇంకా కొన్ని గదులలో బంధింపబడియే యున్నవి. ఇందుకు కారణమేమో తెలియదు. విచారించగ స్థలసంకోచమేనని ప్రాచ్య పరిశోధనశాల డైరెక్టరుగారు చెపుచున్నారు.

ఈ విధముగా ఇట్టి అపూర్వ వస్తు సంచయమును గదిలో మూసియుంచుటకంటే, ఏప్రియలు నెలలో హైదరాబాదులో జరుగబోయే ప్రపంచ తెలుగు మహాసభలకు సంబంధించిన ప్రదర్శనశాలలోనైనా, వీటిని ప్రదర్శించుట కిచ్చినట్లు తెలుసుకొని ఆదేశించినారు. కుటుంబ సభ్యులలో పరయోజనులకు, దైవజనులకు వాటాలు ఏకముగా యుచ్చునప్పుడు ఎటు నిర్ణయించగలరు? ఇప్పుడు వాటాలు అనుబంధములలో ఏ విధముగా మీకు తెలుప గలరు? ఈ విషయములో వివరములు విశదపరచుట అవసరము.

ఒక వ్యక్తిని ఉదాహరణముగ తీసుకొని 1వ పారంలోని భూకమతాల వివరములు, దానిలోని అనుబంధములు పూర్తిచేసి, ప్రభుత్వ సమాచార, పురపరంబంధ శాఖ, పత్రికా ప్రకటన చేయుట చాలవసరము. దీని వలన రైతులకు సులభము, ప్రభుత్వము 1 వ పారంలోని భూకమతాల పరిమితి సరియైన వివరములను సేకరించగలదు. ప్రభుత్వ సమాచార పురపరంబంధ శాఖ వెంటనే తగు శ్రద్ధ వహించి, 1వ పారములోని భూకమతాల వివరములను విశదపరచుచూ, రైతులోకమును ఆకర్షించి, సరియైన వివరములను సేకరించమని విజ్ఞప్తి చేయుచున్నాను.

శనగపర్తి వెంకటేశ్వర్లు, రిటైర్డు ప్రధానోపాధ్యాయులు, రాంనగరు, వోంగోలు.

భూకమతాల గరిష్ట పరిమితి

ఆర్యా! భూకమతాల గరిష్ట పరిమితి వివరములు తెలుపవలసిన రైతులుపెక్కుమంది నిరక్షరాస్యులని, గ్రామసీమ నివాసులని ప్రభుత్వమునకు తెలియయున్నది. కమతాల వివరములు తెలుపవలసిన 1వ పారం పూర్తి చేయుటలో గ్రామ కరణములు, సర్వేయర్లు, న్యాయవాదులు మొదలైన వారు రైతులకు వివరములను తెలుపుటకు, ఒక్కొక్కరు ఒక్కొక్క విధముగా సలహా లిస్తున్నారు. వారిలో సమన్వయము కనుపించుటలేదు. రైతులు తికమకలగు చున్నారు.

1 వ పారం 8 వ పేజీలో గమనిక 4లో క్రతి అనుబంధములో I, II, III భాగములలో, కుటుంబ సభ్యుల వాటాలకు వచ్చిన భూముల వివరములు తెలుపవని ఆదేశించినారు. కుటుంబ సభ్యులలో పరయోజనులకు, దైవజనులకు వాటాలు ఏకముగా యుచ్చునప్పుడు ఎటు నిర్ణయించగలరు? ఇప్పుడు వాటాలు అనుబంధములలో ఏ విధముగా మీకు తెలుప గలరు? ఈ విషయములో వివరములు విశదపరచుట అవసరము.

ఒక వ్యక్తిని ఉదాహరణముగ తీసుకొని 1వ పారంలోని భూకమతాల వివరములు, దానిలోని అనుబంధములు పూర్తిచేసి, ప్రభుత్వ సమాచార, పురపరంబంధ శాఖ, పత్రికా ప్రకటన చేయుట చాలవసరము. దీని వలన రైతులకు సులభము, ప్రభుత్వము 1 వ పారంలోని భూకమతాల పరిమితి సరియైన వివరములను సేకరించగలదు. ప్రభుత్వ సమాచార పురపరంబంధ శాఖ వెంటనే తగు శ్రద్ధ వహించి, 1వ పారములోని భూకమతాల వివరములను విశదపరచుచూ, రైతులోకమును ఆకర్షించి, సరియైన వివరములను సేకరించమని విజ్ఞప్తి చేయుచున్నాను.

శనగపర్తి వెంకటేశ్వర్లు, రిటైర్డు ప్రధానోపాధ్యాయులు, రాంనగరు, వోంగోలు.

దినఫలం

9-4-1975 బుధవారం

శక సం 1897 చైత్రమాసం 19

మేషం : ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. ఆరోగ్యం బాగుంటుంది.

వృషభం : అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి.

మిథునం : వృత్తిలో అవాంతరం పెరుగుతుంది. ఆరోగ్యం బాగుంటుంది. విపరీత కాలాక్షేపాల్లో పాల్గొంటారు.

కర్కాటకం : ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి.

సింహం : ప్రయోజనంగల సంభాషణలు జరుపగలరు. సాటివారిలో గౌరవం లభిస్తుంది.

కన్య : వ్యాపారంలో సాటివారి పోటీ పెరుగుతుంది. దైవకార్యాలు నెరవేరుతాయి.

తుల : వృత్తి వ్యాపారాలు పోత్సాహకరంగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

వృశ్చికం : అన్ని వ్యవహారాలలోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. బంధు మిత్రులను కల్సుకొంటారు.

ధనుస్సు : అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. విదేశ కాలాక్షేపాల్లో పాల్గొంటారు.

మకరం : మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

కుంభం : ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ఆరోగ్యం బాగుంటుంది. విదేశ కాలాక్షేపాల్లో పాల్గొంటారు.

మీనం : సహచరులతో కూడిన వ్యవహారాలలో మమత్వం రాగలదు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది.

--మహేష్.

మాడూరి సమస్య

మర్లకుంట కొరత

(10 రు. బహుమతి పొందిన లేఖ)

మా వూరులో రెండు గవర్నమెంటు స్కూళ్లు వున్నాయి. అయితే రెండు స్కూళ్లలో మాత్రం వున్నారు. అయితే రెండు స్కూళ్లలో పిల్లలు మాత్రం లేరు. చిలుకపల్లి, పెద్దపాలెం, పొన్నూరు, ముత్తగూడెం పోస్టు, కుర్నూలు పరగణా, ప్రకాశం జిల్లా.

రైల్వే ఉద్యోగులకు గృహవసతి సౌకర్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: భారత రైల్వేలలో అత్యధిక సంఖ్యలో నిర్మించిన పరిశ్రమలలో ఉద్యోగులలో సూరింటు 56 గురికి ప్రభుత్వం గృహవసతి కల్పించింది. ఇటువంటి ఉద్యోగుల మొత్తం సంఖ్య ఆరు లక్షల 19° వేలు కాగా వారిలో 391 వేలమంది రైల్వే క్వార్టర్స్‌లో ఉంటున్నారు. పగలురాత్రి అత్యవసర అవసరమైతే అప్పుడు విధుల నిర్వహణకు రావలసి ఉండే ఉద్యోగులకోసం ఒకనిర్దిష్ట కార్యక్రమం ప్రకారం గృహాలు నిర్మించాలని రైల్వే, నిర్వాహకులు ఉద్దేశిస్తున్నారు. పెద్ద కేంద్రాలకు దూరంగా ఉండే రైల్వే స్టేషన్లలో పనిచేసే ఇతర ఉద్యోగులు కూడా ఇతరత్రా ఇండ్లు, అద్దెకు దొరకని సందర్భాలలో రైల్వే గృహాలు కేటాయించడం జరుగుతున్నది. ఇటువంటి ఉద్యోగుల సంఖ్య 7 లక్షల 33 వేలు అలాగ నీరిలో అక్టా 49 వేలమందికి గృహవసతి కల్పించారు. మొత్తం రైల్వే సిబ్బందిలో సూరింటు సుమారు 38 గురికి ఇలా గృహవసతి కల్పించడం జరిగింది.

భారత రైల్వేలలో పనిచేస్తున్న ఉద్యోగుల కోసం ఉద్దేశించిన గృహాల సంఖ్య 1974 మార్చి 31వ తేదీ నాటికి 5,39,641. 1950—51 నాటి నుంచి దాదాపు 2,21,280 గృహాలు నిర్మించారు. గృహాల రూ. 150 కోట్లు వ్యయం అయింది. గత నాలుగు సంవత్సరాలలో రైల్వే ఉద్యోగుల గృహాల నిర్మాణానికి రూ .23 కోట్ల 45 లక్షలు వ్యయం చేశారు. ఇందునిమిత్తం 1975—76 నాటి బడ్జెటులో రూ. 5 కోట్ల 68 లక్షలు కేటాయించారు.

కరిబసవ స్వామి రథోత్సవం

అనంతపురం, ఏప్రిల్ 8: దిరవకొండలో శ్రీ కరిబసవస్వామి రథోత్సవం జరిగింది. ఈ ఉత్సవానికి చుట్టుప్రక్కల ప్రజలు పాల్గొన్నారు.

ఆర్మీ ఆర్డినెన్స్ కోర్ ద్విశత జయంతి

హైదరాబాదు, ఏప్రిల్ 8 ఆర్మీ ఆర్డినెన్సు కోరు ద్విశత వర్షోత్సవం నేడు సికింద్రాబాద్‌లో వైభవంగా జరిగ

గంటల పంచాంగం

శ్రీ ఆనంద సం. ఫాల్గుణ బహుళ త్రయోదశి

శ్రీ ఆనందసం. ఫాల్గుణ బహుళత్రయోదశి 1975 ఏప్రిలు 9 బుధవారం బహుళ త్రయోదశి సా. 6—20, పూర్వాభాద్ర ర. 9—56, వర్జ్యం లేదు. 1975 ఏప్రిలు 10 గురువారం బహుళ చతుర్దశి రా. 8—24, ఉత్తరాభాద్ర ర.12.29, వర్జ్యం వ.8.33 ల 10—19 కు.

ఒరుశేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి పేయుకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ ఆనంద సం. ఫాల్గుణ బహుళ త్రయోదశి బుధవారం

వియత్నాం యుద్ధంలో అమెరికా జోక్యం

వియత్నాం యుద్ధంలో అమెరికా సైనికంగా ప్రత్యక్ష జోక్యం కల్పించుకునే విషయమై ఇప్పుడు శ్రద్ధగా ఆలోచిస్తున్నదని అమెరికా సైన్యాధ్యక్షవర్గం ప్రధానాధికారి జనరల్ బ్రవున్ మొన్న జకార్తాలో చెప్పడాన్నిబట్టి చూస్తే కాంబోడియా యుద్ధప్రభావం అమెరికాపై బాగా పని చేస్తున్నట్లే కనిపిస్తున్నది. కాంబోడియా దాదాపు కమ్యూనిస్టుల పాదాక్రాంతమైపోవడం వల్ల, దక్షిణ వియత్నాంకు కూడా అదే దుర్గతి సంప్రాప్తించకుండా చూడాలని అమెరికా ఆదుర్దా పడడం సహజం. అధ్యక్షుడు శ్రీ గెరాల్డ్ ఫోర్డ్ ఈ మధ్య శాంటియాగోనుంచి ఒక పత్రికా ప్రకటన చేస్తూ— ఏమైనా సరే దక్షిణ వియత్నాం, కాంబోడియా లను కమ్యూనిస్టుల వశం కానివ్వబోము అని స్పష్టం చేయడంకూడా ఈ సందర్భంలో గమనార్హం. అమెరికా ఆదుర్దాకు కారణం, దక్షిణ వియత్నాం ఏమైపోతుందనేదేకాదు—దక్షిణవియత్నాం గనుక కమ్యూనిస్టుల వశమైపోతే, దాని ప్రభావం నాటోరాజ్యాలు పైన విశేషించి ఆసియాలో, అమెరికాను నమ్ముకునివున్న థాయ్‌లాండ్, ఫిలిప్పీన్స్‌లపై తప్పకుండా వుంటుందని, తమ నాయకత్వానికి, పలుకుబడికి దెబ్బ తగులుతుందని అమెరికా భయం.

అయితే, వియత్నాం యుద్ధంలో అమెరికా ప్రత్యక్షంగా జోక్యం కల్పించుకోవాలని అనుకున్నా, అది ఎంతమటుకు చేయగలదన్నది సందేహాస్పదం. రెండు దశాబ్దాలకు పైగా వియత్నాం యుద్ధంలో పాల్గొని, కొన్ని వందల కోట్ల డాలర్లు దండుగపడటమేగాక, 50 వేల సైనికులనుకూడా బలి యివ్వవలసివచ్చిన స్థితిలో, మళ్లీ సైనిక జోక్యాన్ని అమెరికన్ ప్రజలు సహించరన్నది స్పష్టం. అదీగాక వియత్నాంకు సైన్యాలను పంపాలంటే ముందుగా అమెరికన్ కాంగ్రెస్ అనుమతి పొందనిదే ప్రభుత్వం ఆ పని చెయ్యరాదన్న నిషేధంకూడావున్నది. అటువంటప్పుడు ప్రత్యక్ష జోక్యం గురించి అమెరికా శ్రద్ధగా ఆలోచిస్తున్నదంటే- ఆ జోక్యంయొక్క స్వరూపం, స్వభావం ఎలా వుంటుందో తెలియదు. సప్తమనౌకా దళాన్ని సన్నద్ధం చేయడంగానీ వియత్నాంప్రాంతానికి తరలిస్తున్నామని చెప్పడంగాని సైనికజోక్యం ప్రారంభానికి నిదర్శనం కాదు. అయినా ఒకవేళ అమెరికా ప్రభుత్వం కాంగ్రెస్‌ను ఒప్పించిగాని, లేదా మరేదైనా పరోక్షపద్ధతిలోగాని, సైనిక జోక్యానికి పాల్పడితే, ఈ దశలో సాధించగలిగిందికూడా ఏమీ కనిపించదు. దక్షిణ వియత్నాంలో మూడింట రెండువంతులు విమోచన సైన్యాల అదీనంలోకి పోయింది. హ్యూడాంగ్ మొదలైన ప్రధాన నగరాలు, పెద్ద సైనిక స్థావరాలు కోల్పోవడం కూడా జరిగింది. దక్షిణ వియత్నాం సైనికుల స్థైర్యం పూర్తిగా దిగజారిన స్థితిలో ఇప్పుడు అమెరికా యుద్ధంలోకి దిగినా వెంటనే పరిస్థితి మారిపోతుందని, విమోచన సైన్యాలు భయపడి పారిపోతాయనిఅనుకోవడం కల్ల. పైగా, రష్యా చైనాల మద్దతుతో సాగుతున్న యుద్ధం మరింత ముమ్మరమయే ప్రమాదం వుంటుంది. ప్రత్యక్షజోక్యం తగదు సుమా అని అమెరికాకు రష్యా చేసిన హెచ్చరిక అర్థం ఇదే.

ఇప్పుడు అమెరికా చేయవలసింది ప్రత్యక్ష సైనిక జోక్యం ఆలోచనకన్నా చర్చలద్వారా ఈ సంక్షోభానికి పరిష్కారాన్ని సాధించడమే. ఉత్తర వియత్నాం విప్లవ సైన్యం, తాత్కాలిక విప్లవప్రభుత్వము కూడా దక్షిణవియత్నాం ప్రభుత్వంతో చర్చలకు సిద్ధంగా వున్నట్లు తెలుస్తున్నది. అయితే, థియూకు వియత్నాం ప్రజలలోగాని ఆళారికి సైన్యంలోగాని ఏమాత్రం ప్రతిష్ఠ లేదన్నది స్పష్టం. ఇప్పటికి రెండుసార్లు ఆయనపై జరిగిన తిరుగుబాటు యత్నాలే ఇందుకు తార్కాణం. వివిధ ప్రతిపక్షాల నాయకులు, మతాధిపతులుకూడా థియూను వెంటనే తొలగించి విమోచన దళాలతో వెంటనే సంప్రదింపులు ప్రారంభించాలని కోరుతున్నారు. అప్రతిష్టపాలైన వారు అధికారంలో కొనసాగడానికి సహాయపడితే కంబోడియాలో ఏమైందీ అమెరికాకు తెలిసివచ్చింది. దక్షిణ వియత్నాంకు అటువంటి విపత్తు సంభవించకుండావుండాలంటే అమెరికా తన పలుకుబడిని ఉపయోగించి ఇప్పటికైనా థియూ వైదొలగేట్లుచేయడం అవసరం. రాజకీయ పరిష్కార ప్రయత్నానికి మార్గం కూడా సుకరం అవుతుంది.

రాష్ట్ర జనసంఘ్ కోర్కెల దినం

హైదరాబాద్, ఏప్రిల్ 7: భారతీయ జనసంఘ్ ఆంధ్రప్రదేశ్ విభాగం కార్యకర్తలు నిన్న కోర్కెల దినం సందర్భంలో ఆర్. టి. సి. కాలనీలో సమావేశమయ్యారు. సమావేశానికి పట్టణ కార్యవర్గ సభ్యుడు శ్రీ బి. ఎస్. నాగరజయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ నాగరాజయ్య ప్రసంగిస్తూ, అంతరంగిక భద్రతాచట్టం, రక్షణ నిబంధనలు, తదితర చట్టాలు, నిర్బంధాల విధింపుకు ప్రభుత్వం వాడుతున్న అధికారాలు దుర్వినియోగం చేయబడుతున్నాయని అన్నారు. ఇప్పుడు అత్యవసర పరిస్థితికాని ఈ చట్టాలను కొనసాగించాల్సిన అవసరంకాని లేదని, అందువల్ల ఈ నిర్బంధాలను వెంటనే తొలగించాలని ఆయన చెప్పారు. ముఖ్య విషయాలపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తమ దృక్పథాన్ని సమీక్షించుకుని—అవినీతి, బంధుప్రీతి, ధరల పెరుగుదల అరికట్టబడేట్లు చూడాలని ఆయన కోరారు. ఈ విషయాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజాస్వామ్యానికి, దేశభద్రతకు వారు శక్తి వంచన లేకుండా పాటుపడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యక్షుడు శ్రీ జయరాం శర్మ వందన సమర్పణ కావించారు.

డోనేకల్‌లో హరిజన దినోత్సవం

అనంతపురం, ఏప్రిల్ 8: ఉరవకొండ పంచాయతి సమితిలోని డోనేకల్ గ్రామంలో ఇటీవల హరిజన దినోత్సవం జరుపబడింది, సర్పంచ్ శ్రీ శివన్న గౌడ్ అధ్యక్షత వహించారు.

బ్లాక్ ప్రజా సంబంధాల సహాయాధికారి శ్రీ జె. ఎస్. గోపాలకృష్ణ, విస్తరణాధికారి (సహకారం) శ్రీ రామచంద్రయ్య, విస్తరణాధికారి (పంచాయతీలు) శ్రీ మొహిద్‌రావు నాయుడు, విస్తరణాధికారి (మహిళలు శిశు సంక్షేమం) శ్రీమతి జె. జయజ్యోతిబాయి హరిజన దినోత్సవ ప్రాముఖ్యతను గురించి ప్రసంగించారు.

అత్యంత పరిశుభ్రంగా ఉంచబడిన ఇంటికి, ఆరోగ్యంగా ఉన్న శిశువులకు, తదితర విజేతలకు శ్రీ శివన్న గౌడ్ బహుమతులు పంచిపెట్టారు,

గ్రామాభివృద్ధి అధికారి శ్రీ కృష్ణారెడ్డి వందన సమర్పణ కావించారు. (స్వ. వి.)

పెట్రోలు ధరల సమస్య-ఒక పరిశీలన-3

సాధారణంగా ఏ వస్తువుకైనా పరిమితమైన గిరాకీ, సరఫరాలను బట్టి ధర నిర్ణయం జరుగుతుంది. పెట్రోలు వంటి వస్తువులు భూగర్భంలో నిక్షిప్తమైన కారణం చేత దాని సరఫరా మీద మానవాధికారం లేదు. కేవలం మనం నిర్ణయించుకొని గరిగింది, సంవత్సరానికి ఎంత రేటున ఉత్పత్తి చేసుకోవాలి అన్నది మాత్రమే. ఈ రేటు పెరిగితే ప్రపంచంలోని పెట్రోలు నిలువలు కొద్ది సంవత్సరాలలో కరిగిపోతాయి. తక్కువ రేటున ముడిసరుకు త్రవ్వితీస్తే గనులు మరి కొన్ని సంవత్సరాలు మనికిడిలో వుంటాయి. సముద్ర తీర ప్రాంతాలలో గనుల కోసం అన్వేషణ కొనసాగుతున్నది. కానీ యింకా సత్వర ఫలితాలు కనిపించడం లేదు. ఈ అన్వేషణ కూడా విపరీతమైన ఖర్చుతో కూడుకొని అన్ని దేశాలకూ అందుబాటులో లేదు. పశ్చిమ వైపు అమెరికా, యూరపు వంటి పారిశ్రామిక దేశాలలోనే గాక అభివృద్ధి పథకాలు, ప్రణాళికలు అమలు జరుపుకుంటున్న వెనుకబడిన దేశాలలో కూడా పెట్రోలు అవసరాలు నానాటికీ పెరుగుతున్నాయి. ఈ విధంగా ఒక వైపు అనిశ్చితమైన సరఫరా, పెరుగుతున్న గిరాకీ గల ఏ వస్తువు పైనా ధర పెరగడం సహజం, సాధారణ వ్యాపార సూత్రం. కాని విచిత్రమేమిటంటే 1951 లో బారెలు 1.10 డాలర్ల ధర గల ముడిసరుకు 1973 వరకూ కూడా అదే ధరలో వున్నది. ప్రపంచంలో ఏ వస్తువుయొక్క ధర కూడా యీ ఇరవై సంవత్సరాలలో అంతస్థిరంగా నిలవలేదు. ఇందుకు కారణం ముఖ్యంగా, అమెరికన్, యూరోపియన్ ఆయిల్ కంపెనీల విధానాలే. వారు సూచించే గనులున్న దేశాల ప్రభుత్వాలతో చేసుకున్న ఒప్పందాల ప్రకారం, శుద్ధి చేయబడిన పెట్రోలియం, ధరలలో నిర్ణీత శాతం ప్రకారం రాయల్టీలు చెల్లించారు. ధరలు పెరిగితే రాయల్టీలు పెరుగుతాయి. పైగా తమ దేశాలలో వినియోగదారులు అనేక రాకు డెబ్బతగులు తుంది. అందుచేత కంపెనీలన్నీ కూడి ముడిసరుకు ధరను అత్యంత స్వల్ప స్థాయిలో ఉంచాయి. కేవలం ముడిసరుకు, అందువలన అభించే ఆదాయమూ తప్ప మరే లాభరహిత వనరులూ లేని అరబ్ దేశాలకు యీ ధరల విధానం వలన ఎంతో నష్టం వాటిల్లింది. సహజ గనులు కూడా కొన్ని సంవత్సరాలలో ఎండిపోక తప్పదు. అటువంటప్పుడు మన్నయంగా కొన్ని యింధనాలను కనుగొనడం. రెండవది పెట్రోలు ధరలు పెంచి గిరాకీని అదుపులోనికి తీసుకురావడం. ఈ రెంటిని కొంచెం వివరంగా పరిశీలిద్దాం. పెట్రోలుకు ప్రత్యామ్నాయ పదార్థాలకోసం కొన్ని సంవత్సరాల క్రిందటనే పరిశోధనలు ప్రారంభమయ్యాయి. కానీ అంతర్జాతీయ (లేక బహు జాతీయ) పెట్రోలు కంపెనీలు తమ వ్యాపారానికి దెబ్బ కలుగు తుందన్న భయంతో ఆ ప్రయత్నాలు కొనసాగకుండా అడ్డుపడ్డాయి. బొగ్గు, కలప వంటి యింధనాలు పాతబడ్డాయి. అత్యధిక పరిమాణంలో వాడితేనప్ప తగినంత శక్తి ఉద్భవించదు. ఇది భర్తులో కూడిన పని. అందులోనే పెట్రోలు, యితర సూచెలు వాడకంలోకి వచ్చాయి. అణుశక్తి యుగం యింకా చెప్పుకోతగ్గంత రాలేదు. దుర్లభమయిం రేడియం వంటి అణు పదార్థాలు కూడా చెప్పుకోతగ్గన అభివృద్ధి లేదు. పైగా వీటిని విస్తృత విధిగా వాడటం ప్రమాదంతో కూడిన పని. అంతే గాక యిప్పుడున్న పరిశ్రమల యంత్రాలు డిజైన్లు అన్నీ మార్చి వేస్తేనే తప్ప అణుశక్తి వాడటం జరుగదు. అది అసాధ్యం అణుశక్తితో విద్యుచ్ఛక్తితో విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసి దాని సహాయంతో కొంత వరకు పని గడుపు కొనవచ్చును. స్థిరమైన యంత్రాల వరకూ యిది ఉపకరిస్తుంది. కాని కార్లు, బస్సులు వంటి చలన యంత్రాల సమస్య చాలా వరకు అలాగే ఉండిపోతుంది.

(ఇంకా వుంది)

(రెండవ వ్యాసం 6—వ తేది పత్రికలో ప్రచురితమైంది.)

శ్రీ విష్ణుభట్ల శ్రీరామచంద్ర

దీపం ఉండగానే యిల్లు చక్కబెట్టుకుని దొరణిలో పారబాటు లేదేమో! 1951 నుంచీ యీ నాటివరకూ ఉత్పత్తి చేసి, వినియోగంలోని తెచ్చినంత, 1951 వరకూ అంతకుపూర్వపు సంవత్సరాలన్నీ కలిసినా జరగలేదు. రాబోయే పది సంవత్సరాలలోనూ క్రిందటి పాతిక సంవత్సరాల మొత్తం కంటే ఎక్కువ నూనె, పెట్రోలియంయొక్క అవసరాలకు పదార్థాల అవసరం కలుగు తుందని అంచనా. ఈ వినియోగపు రేటున ప్రపంచంలోని యిప్పుడు కనుగొన్న, కనుగొనబోయే గనుల ఉత్పత్తి, అంతా ముడు నాలుగు దశాబ్దాలకంటే ఎక్కువ కాలం ఉండదు. దీనిని నివారించాలంటే రెండే రెండు మార్గాలున్నాయి. ఒకటి పెట్రోలుకు ప్రత్యామ్నాయంగా కొన్ని యింధనాలను కనుగొనడం. రెండవది పెట్రోలు ధరలు పెంచి గిరాకీని అదుపులోనికి తీసుకురావడం. ఈ రెంటిని కొంచెం వివరంగా పరిశీలిద్దాం. పెట్రోలుకు ప్రత్యామ్నాయ పదార్థాలకోసం కొన్ని సంవత్సరాల క్రిందటనే పరిశోధనలు ప్రారంభమయ్యాయి. కానీ అంతర్జాతీయ (లేక బహు జాతీయ) పెట్రోలు కంపెనీలు తమ వ్యాపారానికి దెబ్బ కలుగు తుందన్న భయంతో ఆ ప్రయత్నాలు కొనసాగకుండా అడ్డుపడ్డాయి. బొగ్గు, కలప వంటి యింధనాలు పాతబడ్డాయి. అత్యధిక పరిమాణంలో వాడితేనప్ప తగినంత శక్తి ఉద్భవించదు. ఇది భర్తులో కూడిన పని. అందులోనే పెట్రోలు, యితర సూచెలు వాడకంలోకి వచ్చాయి. అణుశక్తి యుగం యింకా చెప్పుకోతగ్గంత రాలేదు. దుర్లభమయిం రేడియం వంటి అణు పదార్థాలు కూడా చెప్పుకోతగ్గన అభివృద్ధి లేదు. పైగా వీటిని విస్తృత విధిగా వాడటం ప్రమాదంతో కూడిన పని. అంతే గాక యిప్పుడున్న పరిశ్రమల యంత్రాలు డిజైన్లు అన్నీ మార్చి వేస్తేనే తప్ప అణుశక్తి వాడటం జరుగదు. అది అసాధ్యం అణుశక్తితో విద్యుచ్ఛక్తితో విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసి దాని సహాయంతో కొంత వరకు పని గడుపు కొనవచ్చును. స్థిరమైన యంత్రాల వరకూ యిది ఉపకరిస్తుంది. కాని కార్లు, బస్సులు వంటి చలన యంత్రాల సమస్య చాలా వరకు అలాగే ఉండిపోతుంది.

(ఇంకా వుంది)

(రెండవ వ్యాసం 6—వ తేది పత్రికలో ప్రచురితమైంది.)

ఒంగోలులో పాలశీతల కేంద్రం: మంత్రి శ్రీ రంగారెడ్డి ప్రారంభోత్సవం

ఒంగోలు, ఏప్రిల్ 7: ఒంగోలులో పాలశీతల (చిల్లింగ్) కేంద్రానికి రాష్ట్ర అర్థిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డి నేడు ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రాజెక్టుకు సివిల్ పనుల్తోపాటు, యంత్ర సామగ్రికి అయిన వ్యయంతోపాటు మొత్తం అయిన ఖర్చు రు. 11 లక్షలు.

ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ టి. వి. రెడ్డి సభ్యులకు స్వాగతం చెప్పారు. ప్రకాశం జిల్లాలో యిది మొదటి పాలశీతల కేంద్రం అని ఆయన పేర్కొన్నారు. క్రిందటి ఏడాది రు. 10 కోట్ల రూపాయల విలువైన పాలను పట్టణాల్లో కొనుగోలుచేసి, పట్టణాలలో పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. వచ్చే ఏడాదికి గ్రామాలలో రు. 50 కోట్ల విలువైన పాలు కొనుగోలు చేస్తారు. జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. నారాయణన్, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఎన్. భాస్కరరెడ్డి, పశుగణాభివృద్ధి శాఖ డైరెక్టరు డాక్టరు పిరాజి కూడా మాట్లాడారు.

ఒంగోలుజాతి పశు సంపద శ్రేష్ఠతను యీ జిల్లా ప్రజలు మరువరాదని, యీ జాతిని సంరక్షించుకోవాలని, పశుగణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఎన్. వెంకట రామారెడ్డి సూచించారు. మార్కాపురంలో పాలశీతల కేంద్రాలు (కూలింగ్ సెంటర్స్) నెలకొల్పటం జరుగుతుందని కూడా ఆయన చెప్పారు. రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి కార్పొరేషన్ అన్నదాన సత్రాలలాగ నిర్వహించబడరాదని, పేదలకు, సేవ చేసే విధంగా నిర్వహించబడాలని అర్థికమంత్రి శ్రీ రంగారెడ్డి సూచించారు. పేదలకు సేవ చేయగలిగితే కార్పొరేషన్‌కు నష్టం వచ్చినా వారు విచారించమని అన్నారు.

మేనేజింగ్ డైరెక్టరు శ్రీ కె. వి. ఎస్. సూర్యనారాయణ వందన సమర్పణ చేశారు.

- - - - -

అణిచివేత వ్యతిరేక దినం పాటింపు

కర్నూలు, ఏప్రిల్ 8: అణచివేత వ్యతిరేక దినం సందర్భంలో నందికొట్కూరులో అధ్యక్షుడు శ్రీ శంకరరెడ్డి అధ్యక్షతన ఒక బహిరంగ సభ జరిగింది.

జిల్లా జనసంఘ్ అధ్యక్షుడు శ్రీ పి. మల్లికార్జున ప్రసంగిస్తూ, అత్యవసర పరిస్థితికి సంబంధించిన చర్యలను తక్షణం ఉపసంహరించడం అవసరమని, నిజానికి అని దేశంలోని అభ్యుదయ ఉద్యమాలను అణిచివేయడానికి, కాంగ్రెసు పార్టీ ప్రయోజనాలను కాపాడటానికి ఉపయోగింపబడుతున్నాయని నొక్కి చెప్పారు. స్వ. వి.)

శ్రీ కాకుళంలో శ్రీ ఎం. ఆర్. కు సన్మానం

శ్రీకాకుళం, ఏప్రిల్ 7: శ్రీకాకుళం ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. అప్పారావును సత్కరించారు.

పంచాయతీరాజ్య శాఖామంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసు అధ్యక్షత వహించారు.

ప్రిన్సిపాల్ శ్రీ రామకృష్ణ రావు పరిచయ వాక్యాలు పలికారు. శ్రీకాకుళంలో పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రాన్ని మంజూరు చేసి పండుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని, యు. జి. సి. మంత్రి అభినందించారు. కేంద్రం నెలకొల్పడంలో ప్రభుత్వం సహకరిస్తుందని మంత్రి చెప్పారు. (స్వ. వి.)

పాఠకులకు మనవి

మా వూరి సమస్య శీర్షికకు తమ తమ వూళ్ళ సమస్యలు వ్రాసేవారు పోస్టుకార్డులమీద మాత్రమే వ్రాసి పంపాలని కోరుతున్నాము. ఇంకే విధంగా పంపినవాటిని గమనించడం జరగదు. —సం.

తిరుపతి మ్యూజియము

ఆర్యా! 1950 సం.లో తిరుపతి దేవస్థానంవారు శ్రీ వేటూరి. ప్రభాకర శాస్త్రిగారి ప్రోత్సాహమునన ఒక మ్యూజియమును తిరుపతిలో నెలకొల్పుట జరిగినది. శ్రీ శాస్త్రిగారు ఆ మ్యూజియమునకై అపూర్వమైన ప్రాచీన శిలా శిల్ప ఖండములనేగాక, పదవితా పీఠాపహారైన అన్నమాచార్యుల సంకీర్తనలు గలరాగిరేకులు, సర్వ పరివియుంచిన కీర్తనలు గల శిలలు, ఇవే గాక బందరు నుంచి శ్రీమట్టూరి. కృష్ణారావు, కోట సుబ్బారావు గారు సేకరించియుంచిన అపూర్వ వస్తుసంచయము బహ్మ ఎయుత్తము సంపాదించి తెచ్చిరి. ప్రథమ ప్రభుత్వ ఆస్థాన కవిపండితులైన చెళ్లపిళ్ల వెంకట శాస్త్రి గారికి ప్రభుత్వ నిచ్చిన ఆస్థాన కవి గౌరవ చిహ్నములైన పతకములు, సన్మానములు శాలువలు, వారు ఉపయోగించిన రుద్రాక్షమాల పాదరక్షలు వస్తువు వారు వగైరాలు ఇంకా ఇతర స్థలములనుండి అనేక వస్తుసంచయము సంపాదించి శాశ్వతముగా తిరుపతియందు ఈ ప్రదర్శనశాలను నెలకొల్పగోరి వారుండగానే దీనిని ప్రారంభింప జేసిరి. ఈ వస్తు తెలుగువారి వెలుగు చెన్నెలలు, చూచువారికి ఆనందమును గొల్పగలవని ప్రపంచ తెలుగు మహాసభ కార్యకర్తలు ఇందుకు పూనుకోగలరని ఆశిస్తున్నాను.

వేటూరి శంకరశాస్త్రి,
ముక్కామల.



ప్రభుత్వమునవే వారు ఆరోగ్యమును కోర్చోయి. దినంగతులుగుటయు తటస్థించినది. వారి తదనంతరము కొంత కాలము ప్రదర్శనశాల తెరచి యుండెడిది కాని వస్తువులు ఆది యానివర్శిటీ వారి అధినమునకుండి, వెలుగు చూచుట మానుకొని, ప్రాచ్య పరిశోధనశాలయందు ఒక గదిలో బంధింపబడి యున్నది. శ్రీ శాస్త్రిగారియు, అప్పటి డైరెక్టరు తిరుమాపబస్వామి గారియు, మట్టూరి కృష్ణారావు గారియు చాయాచిత్రములు ఇంకా కొన్ని గదులలో బంధింపబడియే యున్నవి. ఇందుకు కారణమేమో తెలియదు. విచారించగ స్థలసంకోచమేమని ప్రాచ్య పరిశోధనశాల డైరెక్టరుగారు చెప్పుచున్నారు.

ఈ విధముగా ఇట్టి అపూర్వ వస్తు సంచయమును గదిలో మూసియుంచుటకంటే, ఏప్రియలు నెలలో హైదరాబాదులో జరుగబోయే ప్రపంచ తెలుగు మహాసభలకు సంబంధించిన ప్రదర్శనశాలలోనైనా, వీటిని ప్రదర్శించుట కిచ్చినను తెలుగువారి వెలుగు చెన్నెలలు, చూచువారికి ఆనందమును గొల్పగలవని ప్రపంచ తెలుగు మహాసభ కార్యకర్తలు ఇందుకు పూనుకోగలరని ఆశిస్తున్నాను.

వేటూరి శంకరశాస్త్రి,
ముక్కామల.

భూకమతాల గరిష్ట పరిమితి

ఆర్యా! భూకమతాల గరిష్ట పరిమితి వివరములు తెలుపవలసిన రైతులుపెక్కుమంది నిరక్షరాస్యులని, గ్రామసీమ నివాసులని ప్రభుత్వములకు తెలిసియే యున్నది. కమతాల వివరములు తెలుపవలసిన 1వ ఫారం పూర్తి చేయుటలో గ్రామ కరణములు, ప్రయోజనేచ్ఛు, న్యాయవాదులు మొదలైన వారు రైతులకు వివరములను తెలుపుటకు, ఒక్కొక్కరు ఒక్కొక్క విధముగా సలహా లిస్తున్నారు. వారిలో సమస్యయు కుమసీంచుటలేదు. రైతులు తికమకలగు చున్నారు.

1 వ ఫారం 8 వ పేజీలో గుమిక 4లో ప్రతి అనుబంధములో I, II, III భాగములలో, కుటుంబ సభ్యుల వాటాలకు వచ్చిన భూముల వివరములు తెలుపమని ఆదేశించినారు. కుటుంబ సభ్యులలో పరోక్షజనులకు, పైవారులకు వాటాలు ఏకముగా యున్నప్పుడు ఎటు నిర్ణయించగలరు? ఇప్పుడు వాటాలు అనుబంధములలో ఏ విధముగా మీకు తెలుప గలరు? ఈ విషయములో వివరములు విశదపరచుట అవసరము.

ఒక వ్యక్తిని ఉదహరణముగా తీసుకొని 1వ ఫారంలోని భూకమతాల వివరములు, దానిలోని అనుబంధములు పూర్తిచేసి, ప్రభుత్వ సమాచార, పవురసంబంధ శాఖ, పత్రికా ప్రకటన చేయుట చాలా అవసరము. దీని వలన రైతులకు సులభము, ప్రభుత్వము 1 వ ఫారంలోని భూకమతాల పరిమితి సరియైన వివరములను సేకరించగలదు. ప్రభుత్వ సమాచార పవుర సంబంధ శాఖ వెంటనే తగు శ్రద్ధ వహించి, 1వ ఫారములోని భూకమతాల వివరములను విశదపరచుచూ, రైతులోకమును ఆకర్షించి, సరియైన వివరములను సేకరించమని విజ్ఞప్తి చేయుచున్నాను.

శవగువరపు వెంకటేశ్వర్లు, రిటైర్డు ప్రధానోపాధ్యాయులు, రాంనగరు, వొంగోలు.

ముఖ్యమంత్రి ప్రకటన

ఖమ్మం, ఏప్రిల్ 8: శాసనమండలిలో ఏప్రిల్ 2 వ తేదీన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అత్యంత సముచితమైన నిర్ణయాలు తీసుకుంటూ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు చేసిన చరిత్రాత్మకమైన ప్రకటనపట్ల ఆంధ్రప్రదేశ్ వందరయితరాజ ఉపాధ్యాయ సంఘం ఖమ్మం జిల్లాశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. హిదుంతరావు హర్షాన్ని ప్రకటించారు.

రాష్ట్రశాఖ కార్యదర్శి శ్రీ డి. వెంకటప్పయ్య కూడా తన హర్షాన్ని ప్రకటిస్తూ పరిశీలనలోవున్న మిగిలిన సమస్యలను గురించి కూడా త్వరలో ప్రకటన చేయగలరన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

కరుణానిధి ప్రకటన

మద్రాసు, ఏప్రిల్ 8: శ్రీ పి. యు. షణ్ముగం ఆహారమంత్రిగా వుండగా, బియ్యం పెండరు విషయంలో జరిగినట్లు ఆరోపించబడిన అవకతవకలగురించి న్యాయ దర్యాప్తు జరిపిస్తామని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడు శాసనసభలో ప్రకటించారు.

రైల్వే ఉద్యోగులకు గృహవసతి సౌకర్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: భారత రైల్వేలలో అధ్యయన నిమిత్తంగా జరిగేటటువంటి ఉద్యోగులలో సూరింటు 56 గురికి ప్రభుత్వం గృహవసతి కల్పించింది. ఇటువంటి ఉద్యోగుల మొత్తం సంఖ్య ఆరు లక్షల 1.98 వేలు కాగా వారిలో 391 వేలమంది రైల్వే క్వార్టర్స్‌లో ఉంటున్నారు. వగలుదాని రాత్రిపూట పనులు అవసరమైతే అప్పుడు విధుల నిర్వహణకు రావలసి ఉండే ఉద్యోగులకోసం ఒకనిర్ణీత కార్యక్రమం ప్రకారం గృహాలు నిర్మించాలని రైల్వే నిర్వాహకులు ఉద్దేశిస్తున్నారు. పెద్ద కేంద్రాలకు దూరంగా ఉండే రైల్వే స్టేషన్లలో పనిచేసే ఇతర ఉద్యోగులు కూడా ఇతరత్రా ఇండ్లు అద్దెకు దొరుకు సందర్భాలలో రైల్వే గృహాలు కేటాయించడం జరుగుతున్నది. ఇటువంటి ఉద్యోగుల సంఖ్య 7 లక్షల 33 వేలు కాగా నీరిలో అక్షా 49 వేలమందికి గృహవసతి కల్పించారు. మొత్తం రైల్వే సిబ్బందిలో సూరింటు సుమారు 38 గురికి ఇలా గృహవసతి కల్పించడం జరిగింది.

భారత రైల్వేలలో పనిచేస్తున్న ఉద్యోగుల కోసం ఉద్దేశించిన గృహాల సంఖ్య 1974 మార్చి 31వ తేదీ నాటికి 5,39,641. 1950—51 నాటి నుంచి దాదాపు 2,21,280 గృహాలు నిర్మించారు. సుమారు రూ. 150 కోట్లు వ్యయం అయింది. గత నాలుగు సంవత్సరాలలో రైల్వే ఉద్యోగుల గృహాల నిర్మాణానికి రూ .23 కోట్ల 45 లక్షలు వ్యయం చేశారు. అందునిమిత్తం 1975—76 నాటి బడ్జెట్‌లో రూ. 5 కోట్ల 68 లక్షలు కేటాయించారు.

కరిబసవ స్వామి రథోత్సవం

అనంతపురం, ఏప్రిల్ 8: ధర్మవరంలో శ్రీ కరిబసవస్వామి రథోత్సవం జరిగింది. ఈ ఉత్సవాలకు వేలాది ప్రజలు హాజరయ్యారు.

ఆర్మీ ఆర్డినెన్స్ కోర్ ద్విశత జయంతి

హైదరాబాదు, ఏప్రిల్ 8: ఆర్మీ ఆర్డినెన్సు కోరు ద్విశత వత్సరోత్సవం నేడు సికింద్రాబాద్‌లో వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కర్నూల్ మొదలిని అధ్యక్షతన సైనిక కవితా సదస్సు జరిగింది. ఈ కవితాసదస్సు లెఫ్టినెంటు జనరల్ ముబలు పర్యవేక్షించి ఆర్డినెన్సుకోరులో పని చేసేవారికి సందేశం ఇచ్చారు. దేశ రక్షణ కృషిలో వీరి ప్రాధాన్యాన్ని ఆయన కొక్కిచెప్పారు.

ఈ ఉత్సవాలలో ఆర్డినెన్సుకోరుకు బహూకరించిన పతకాన్ని లెఫ్టినెంట్ ఎం. వి. రావు స్వీకరించారు. తంతిపాలాశాఖ విడుదల చేసిన 25 పైసల స్టాంపుల అల్బంను కమ్యూనికేషన్లశాఖ ఉపమంత్రి శ్రీ జగన్నాథ మిశ్రా, రేడియో రాష్ట్ర మంత్రి శ్రీ వల్లా నరసింహరాయుడుకు అందచేశారు

కృష్ణనటన హైలైటు!

ప్రసన్నలక్ష్మి పిక్చర్స్‌వారి "కృష్ణ కాపురం" చిత్రాన్ని చూశాను చిత్రం అద్భుతంగా వుంది. కృష్ణ నటన నన్ను ఆకర్షించింది. బాల్యంలో సినిమా మంచిమనిషిగా, అన్నంపెట్టినవారి మేలు మరవని గౌరవాన్ని కాపాడిన ధర్మమూర్తిగా, అంగవైకల్యం వుండేలా రైతుగా కృష్ణ అనమానంగా నటించారు.

ఆయన వేషంలో ఎంత మార్పు తెచ్చారు! యీ తలపాగా ఫోటో తెలియ చెప్తుంది.

కృష్ణనటన హైలైటుగా వున్న "కృష్ణ కాపురం" చిత్రం ఆయన అభిమానులకే గాక తదితర ప్రేక్షకులను కూడా ఆకట్టుకొంటుంది. దీనికి పి. చంద్రశేఖర్‌రెడ

సాగర్,శ్రీశైలంప్రాజెక్టులకునిధులు: ముఖ్యమంత్రికి కేంద్రంహామీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: నాగార్జునసాగర్ శ్రీశైలం ప్రాజక్టులను జాతీయ ప్రాజక్టులుగా పరిగణించి, చాలినంతగా నిధులు కేటాయించవలసిన వస్తకంలో ఆహారోత్పత్తి, ముఖ్యంగా వరి ఉత్పత్తి పెంచడం కన్నం కాగలదని ప్రధాన మంత్రికి ఇతర కేంద్ర మంత్రులకు వివరించి చెప్పడానికే తామిక్కడకు వచ్చామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నేడిక్కడ విలేకరులకు తెలిపారు. శ్రీ వెంగళరావు కేంద్ర ఆహార, వ్యవసాయ, ఉక్కుశాఖల మంత్రులతోను ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులతోను పరస్పరం సమావేశాలు జరిపారు. ఆయన ఇలా అన్నారు.

"కేంద్ర బియ్యం నిల్వలకు ఆంధ్రప్రదేశ్ తనవంతు వాటాను కేంద్రం నిర్ణయించిన లక్ష్యాన్ని దాటి సమకూర్చగలిగింది. కేంద్రం చాలినంతగా సాధన సంపత్తిని అభివంచనేసినందున ఇది సాధ్యమయింది. పరిసాగు క్రింద ఎక్కువ భూమిని చేర్చడం విషయంలో ఇప్పటి లోటుపాటులకు కొనసాగాలంటే నాగార్జునసాగరు కాల్వలను ఇంకా ఎగువకు తీసుకు వెళ్లాల్సి వుంటుంది."

"ప్రధాని శ్రీమతి గాంధి, ఆర్థికమంత్రి శ్రీ పి. మల్హోత్రాల్లో ప్రస్తుత ప్రణాళికలో కేటాయింపులు పెంచడానికి వీలయినదల్లా చేస్తామని హామీ నిచ్చారు. అప్పుడు రెండు ప్రాజక్టుల తాలూకు పదుల కొనసాగింపుకు రాష్ట్ర ప్రభుత్వానికి వీలుంటుంది. ఉక్కు శాఖ మంత్రి శ్రీ యాదవ్‌తో నేను జరిపిన చర్చలు ఫలప్రదమే. వారం రోజులలోగా కేంద్ర ప్రభుత్వం నిధులు ఉక్కు ప్రాజక్టుపై ఒక ప్రకటన చేయగలదని భావిస్తున్నాము."

శ్రీ వెంగళరావు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బారువాను కలుసుకుని సంస్థ వ్యవహారాలు చర్చించారు. ఇవాళ సాయంత్రం హైదరాబాదుకు తిరిగి వెళ్లారు.

ప్రధానితో కేరళ మంత్రి చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: కేరళ ఆర్థికరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ కె. కరుణాకరన్ ఈ లోక్ సభ మధ్యాహ్నం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకుని మిస్సిలిట్‌గ్‌లో రాజకీయ పరిణామంగా రాష్ట్రంలో ఏర్పడిన రాజకీయ పరిస్థితి గురించి ఆమెకు తెలియ జేశారు. రాష్ట్రాన్ని పాలిస్తున్న ఆంబుద పార్టీల సంఘటనలో మిస్సిలిట్‌గ్ ఒకటి.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువా కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

శ్రీ కరుణాకరన్ కాంగ్రెసు వారితో సమావేశమయ్యారు.

ఒరిజినల్ కేరళ కాంగ్రెసు (విలిపోయిన వర్గం) నాయకుడు శ్రీ జాన్ జేకబ్ కూడా ప్రధానిని కలుసుకున్నారు.

శాసనసభముందు బలాబలాలను తేల్చుకోవడానికి కేరళ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెసు పార్టీ బలపరుస్తుందని అభిజ్ఞవర్గాల అభిప్రాయం తెలుస్తున్నది. అచ్యుత మేనన్ మంత్రి వర్గానికి కొంతమంది ప్రతిపక్ష సభ్యులు మద్దతును ప్రకటించినందున సభలో తమకు తప్పక మెజారిటీ వస్తుందని రాష్ట్రాన్ని పాలిస్తున్న సంఘటన విశ్వసిస్తున్నది.

ఐ.టి.ఐ. విద్యార్థుల సమస్యలపై ఏప్రిల్ 10 న చర్య

హైదరాబాద్, ఏప్రిల్ 8: పారిశ్రామిక శిక్షణ సంస్థ విద్యార్థుల, ప్రభుత్వ ప్రతినిధుల సంయుక్త సమావేశాన్ని కార్మిక మంత్రి ఈనెల 10వ తేదీన ఏర్పాటు చేశారు. ఈ సమావేశం ఏర్పాటు దృష్ట్యా, విద్యార్థులు 10వ తేది నుండి జరపదలచిన సంకల్పించిన నిరవధిక నిరాహారదీక్షను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు రాష్ట్ర విద్యార్థి సంయుక్త కార్యాచరణ సంఘపు కన్వీనర్లు శ్రీయుతులు ఏ. మధు, కె. నారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు.

విద్యార్థి ప్రతినిధులు నిన్న కార్మిక మంత్రిని కలుసుకొని, ఉపకారవేతనం మొత్తాన్ని పెంచి వెంటనే విడుదల చేయాలని కోరారు. శిక్షణ పరికరాల కొరత లేకుండా చూడాలని కోరారు.

10వ తేదీన జరిగే విద్యార్థుల ప్రభుత్వ ప్రతినిధుల సంయుక్త సమావేశానికి జరుగబోయేదీగా కార్యాచరణ సమితి సభ్యులకు కన్వీనర్లు విజ్ఞప్తి చేశారు.

ఆరు సూత్రాల పథకంక్రింద కర్నూలుకు రు. 90 లక్షలు

కర్నూలు, ఏప్రిల్ 8: ఆరుసూత్రాల పథకంక్రింద కర్నూలు జిల్లాలో అభివృద్ధి పనులకు రు. 90. 67 లక్షలు కేటాయించబడినట్లు జిల్లా కలెక్టరు శ్రీ కె. కోటేశ్వరరావు నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తెల్పారు. ఇందులో సైనికుల ఇరిగేషన్ పథకం క్రింద నంది కొట్కూరు తాలూకా ఆలగడ్డలో రిజర్వాయరు నిమిత్తమై రక్షణపనులకు అయిదు లక్షలు రూపాయలు సంబంధించి ఏర్పాటుచేసిన సహకార పత్తికొర్ పాక్టరీకి మూడు లక్షలు. పబ్లిక్ వర్క్సుకు పదమూడులక్షలు, వ్యవసాయానికి 4.45 లక్షలు, ఎంచాయతీరాజ్ క్రింద సైనికుల ఇరిగేషన్‌కు లక్ష్యా ఆరవై ఎనిమిదివేలు, విద్యుచ్ఛక్తికి రు. 22.14 లక్షలు, పరిశ్రమలకు అయిదులక్షలు, నెనకుబడిన తరగతులసంక్షేమానికి రెండులక్షలు, షెడ్యూల్‌కులాలసంక్షేమానికి రెండులక్షలు, గిరిజనులకు లక్ష, మత్స్య పరిశ్రమలకు లక్ష, బావుల త్రవ్వకానికి మూడులక్షలు కేటాయింపబడ్డాయి. రక్షిత నీటి పథకానికి (ఇందులో ఆలూరు వీటిపథకంకూడా చేరి ఉన్నది.) రు, 11.20 లక్షలు, రిగ్గులకు ఆరులక్షలు కేటాయింపబడ్డాయి.

దుర్భిక్షానికి గురయ్యే ప్రాంతాల కార్యక్రమం క్రింద కర్నూలుజిల్లాకు ఇరవైలక్షలు ఇవ్వబడిందని, ఇంతవరకు వివిధ అంశాలక్రింద సుమారు రు. 6.95 లక్షలు ఖర్చు చేయబడిందని కలెక్టరు తెల్పారు. ఆరు సూత్రాల పథకం క్రింద జిల్లాలోని వివిధ ప్రాంతాలలో సుమారు 84 గ్రామాల పెనుపకం పరిశ్రమలు పని చేస్తున్నాయని, వీటిలో ఒక్కొక్క పరిశ్రమకు రు. 400 లు వెచ్చించబడుతుందని, అందులో 25 శాతం సబ్సిడీ ఇవ్వబడుతుందని ఆయన చెప్పారు. దుర్భిక్షానికి గురయ్యే ప్రాంతాల కార్యక్రమం క్రింద కూడా సుమారు మూడువందల పరిశ్రమలు ప్రారంభింపబడతాయని ఆయన తెల్పారు.

జాతీయం చేయబడని బ్యాంకు 'ఆంధ్రా బ్యాంకు' 138 బ్రాంచులు త్రవ్వడానికి, పంపుసెట్లను నెలకొల్పడానికి బనగానపల్లి, ధోన్ తాలూకాలలోని సన్నకారు రైతులకు సుమారు ఏడు లక్షల రూపాయలు నిస్తుందని కలెక్టరు చెప్పారు. 1974-75లో బంహిన పర్వాలకు ఇళ్ళ స్థలాల నిమిత్తం 52 గ్రామాలలో దాదాపు 227 ఎకరాల భూమి సేకరింపబడిందని, దీనికు ఏడు లక్షల రూపాయలు ఖర్చయిందని, 3278 మంది దీనివల్ల ప్రయోజనాన్ని పొందుతారని ఆయన తెల్పారు. కలెక్టరు ఆహార ధాన్యాలను గురించి మాట్లాడుతూ ఇతర జిల్లాల నుండి మిగులు ఆహార ధాన్యాలు మార్కెట్టులోకి వస్తూ ఉండటంతో ఆహార ధాన్యాల ధరలు తగ్గుముఖం పట్టాయని ఆయన చెప్పారు. ఆహార ధాన్యాల లెవీ క్రింద బియ్యం నిల్వల్లో ఎద్దు నుండి 4,440 టన్నుల బియ్యం ఉత్పత్తిదారు వద్ద నుండి 6,500 టన్నుల బియ్యం సేకరింపబడింది. (స్వ వి)

కోప్ ఫాబ్రిక్స్ చేనేతవస్త్ర ప్రదర్శనము మరియు
21 వ అఖిల భారత చేనేత వారోత్సవాలు
విజయవాడ జంఖానా క్లబ్ ఆవరణలో
6-4-1975 నుండి 17-4-1975 వరకు
అన్ని రకాల వస్త్రాలపై 10 పర్సెంట్ 10(20 శాతము)
స్పెషల్ రిబేటు గలదు.
బుధవారం 9--4--75 కార్యక్రమం: రా. 7 గంటలకు-
శ్రీ బుర్రా సుబ్రహ్మణ్య శాస్త్రి & పార్టీవారిచే 'హరికథ' నాటకము.
ఆంధ్ర చేనేత సహకార సంఘము లిమిటెడ్, విజయవాడ.



మరణము

ఎలిదెండుల నాగదేవాశ్రమము మరియు శ్రీ పరమస్థితి విద్యామందిర్ సంస్థ కులు అయిన మా తండ్రి శ్రీ నంద్యాల పెద్దరామిరెడ్డి గారు శనివారము 29-3-75 తేదిన స్వర్గస్థులైరి. కావ 10-4-75 తేది గురువారము పుణ్యకర్మ 11-4-75 తేది శుక్రవారము వైకుంఠ సమారాధన మా గ్రామములో శ్రీ శ్రీ శ్రీ సచ్చిదానంద స్వాములవారి అధ్యక్షతన జరుపబడును. బంధు మిత్రులకు తెలియ జేయడమైనది. ఇట్లు,

నంద్యాల వెంకటరమణరెడ్డి (కుమారుడు)

నంద్యాల వెంకట క్రిష్ణారెడ్డి (కుమారుడు)

సైగాన్ చేతకానితనం: అమెరికా సెనేట్లో విమర్శ

వాషింగ్టన్, ఏప్రిల్ 8: హడావిడిగా జరగాలు పడే సైనిక ఉపసంహరణలు పొగిలించి వుపుకు చాలా జటిలమైన అమెరికన్ పాత్రను పొగిలిపడలి చేయడంతో దక్షిణ వియత్నాం మరియు అమెరికా సైనిక సహాయాన్నిపొందే అవకాశాలు ఇరువురించు పోగొట్టుకున్నారని సెనేట్ నాయకులు నిన్న సూచనగా అన్నారు.

11 రోజుల విరామానంతరం కాంగ్రెసు సమావేశాలు నిన్న తిరిగి ప్రారంభమయినవి. పలువురు డెమొక్రాట్లు ప్రసంగిస్తూ, దాదాపు 100 కోట్ల డాలర్ల విలువ గల అమెరికా సైనిక సామగ్రిని వదలివేసినందుకు దక్షిణవియత్నాం సైన్యాన్ని విమర్శించారు. సైనికులు స్త్రీలను, పిల్లలను విర్లక్ష్యం చేసి పశువుల వలె ప్రవర్తించారని ఒక సెనేటరు తరాపించాడు.

కంబోడియా ప్రభుత్వానికి అదనపు సైనిక సహాయం గురించిన తన్నువ నాయిదా త్వరలోనే చెయ్యాలని డెమొక్రాట్ నాయకత్వం నిర్ణయించింది. శుక్రవారం రాత్రి శ్రీ ఫోర్డ్ విదేశ విభాగం గురించి తమ ప్రసంగాన్ని కాంగ్రెసుకు వివరిస్తారు. అప్పటి వరకు ఏ పేర్పు యమూ జరుగదు.

యుద్ధరంగం వార్తలు

ప్రభుత్వ సైన్యాలు చోవ్‌తాన్ అనే కీలక పట్టణాన్ని వదలివేసుకున్నాయి. ఇది సైగాన్‌కు 70 కి.మీ. ఉత్తరంగా వున్నది. ఇప్పటికే 20 రాష్ట్రాలు ప్రభుత్వ సైన్యాల చేయి జారిపోయాయి. చోవ్‌తాన్ పట్టణం బిన్ లాంగ్ రాష్ట్రంలో చిట్ట చివరి ప్రభుత్వరక్షణ స్థావరం.

నిన్నన ప్రభుత్వం 270 వేలమంది సైన్యాన్ని ఆణబేసి 16 రాష్ట్రాలను స్వాధీనం చేసుకున్నది. అందులో 8వ జిల్లాలున్నాయి. ఈ విషయం ఉత్తర వియత్నాం వార్తా సంస్థ నిన్న ప్రకటించింది. పదు పెద్ద నగరాలకు విమోచనం కలిగినదని తెలిపింది.

ఈగాదికి ఆకాశవాణి ప్రత్యేక కార్యక్రమం

హైదరాబాద్, ఏప్రిల్ 8: తెలుగు ఉగాది పండుగ పంచర్భంగా ఈ నెల 11వ తేదీ సాయంత్రం 6 గం.ల 30 ని.లకు ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం అనకణలో తెలుగువారి సాంస్కృతిక సంపదను గురించి వివరిస్తూ 'తెలుగు వెలుగు' అనే పేరిట ఒక ఉత్సవం జరుగుతుంది.

ఈ కార్యక్రమం ఈ ప్రాంతంలోని అన్ని ఆకాశవాణి కేంద్రాలనుంచి ఈ నెల 12వ తేదీ శనివారం ఉదయం 9 గం.ల 45 ని.లకు ప్రసారం అవుతుంది.

మొరార్జీ తూకం 40 గంటలలో కిలో తగ్గుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: శ్రీ మొరార్జీ దేశాయ్ తూకం నిరాహారదీక్ష మొదటి 40 గంటలలో ఒక కిలోగ్రాం లగ్గినట్లు వైద్య ప్రకటనలో తెల్పబడింది. అయన దేహస్థితి ఇతరత్రా మామూలుగానే వున్నట్లు ఆ ప్రకటనలో వుంది.

గుజరాత్ కాంగ్రెస్ ఎం. పి. ల విచారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: గుజరాత్ ఎన్నికలను సత్వరం జరిపించాలని కోరుతూ పాత కాంగ్రెస్ నాయకుడు శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రారంభించిన నిరవధిక దీక్షపట్ల గుజరాత్‌కు చెందిన పార్లమెంటు కాంగ్రెస్ సభ్యులు తీవ్ర విచారాన్ని వెలిబుచ్చారు.

ఈ నిరవధిక దీక్ష అవసరమనీ, క్లిష్టపరిస్థితులకు గురి అవుతున్న ప్రజలకు ఎంత మాత్రం శ్రేయస్కరం కాదని వారుపేర్కొన్నారు.

మొరార్జీకి మద్దతుగా విజయవాడలో నిరాహార దీక్ష

విజయవాడ, ఏప్రిల్ 8: గుజరాత్‌లో సత్వర ఎన్నికలకై ఢిల్లీలో శ్రీ మొరార్జీ దేశాయ్ జరుపుతున్న నిరశనదీక్షకు మద్దతుగా ఇవాళ ఇక్కడ 16 మంది నిరాహారదీక్ష జరిపారు.

వీరిలో ముఖ్యులు: శ్రీ కొమరగిరి కృష్ణమోహన రావు (జ. సం) శ్రీ ఎం. వెంకయ్య నాయుడు (వి. వ.) శ్రీ యలమంచిలి శివాజీ (భా. లో. ద) శ్రీ టి. బిపిన్ చంద్రపాల్.

అహ్మదాబాద్, ఏప్రిల్ 8: నిన్న ఢిల్లీలో నిరాహార దీక్ష ప్రారంభించిన శ్రీ మొరార్జీ దేశాయ్‌కి మద్దతుగా గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి, పాత కాంగ్రెస్ నాయకుడు శ్రీ హితేంద్ర దేశాయ్‌తో సహా వందలాదిమంది కార్యకర్తలు, యితరులు నిన్న ఇక్కడ నిరశన దీక్ష పాటించారు.

ఏప్రిల్ 23న ఆర్. టి. సి. కార్మికులు. గుమాస్తాలసమ్మె

హైదరాబాద్, ఏప్రిల్ 8: ఆర్. టి.సిలో పనిచేసే గుమాస్తాల వ్యాయామైక కార్మికులను పరిష్కరించడంలో యూజమాన్యం చేస్తున్న జాప్యానికి నిరసనగా ఈనెల 23వ తేదీన, రాష్ట్రవ్యాప్తంగా, ఒకరోజు సమ్మెచేయాలని మినిస్టీరియల్ సిబ్బంది కేంద్ర కార్యవర్గం సమావేశంలో నిర్ణయించారు.

సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి. రామమోహనరావుసమావేశానికిఅధ్యక్షత వహించారు.

15 శాతం అదనపుజీతం యివ్వాలని కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగాకరువు భత్యం యివ్వాలని, ఉద్యోగాలకు సరాసరి ఎంపిక పద్ధతి రద్దు చేయాలని, మినిస్టీరియల్ సిబ్బంది కోరుతున్నారు.

ఆర్. టి. సి. యాజమాన్యం కార్మికుల కోర్కెలను అంగీకరించి, వాటిని అమలు చేయకుండా చట్టాలను అడ్డు పెట్టుకుంటున్నందుకు నిరసనగా, కార్మికులు ఈ నెల 23వ తేదీన సమ్మె చేయాలని ఆర్.టి.సి. నేషనల్ మజ్దూర్ యూనియన్ నిర్ణయించింది. నిన్న కూకట్‌పల్లిలో జరిగిన సభలో యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ రామమోహనరావు ఈ విషయం ప్రకటించారు.

శ్రీ భాజా హుస్సేన్ సమావేశానికిఅధ్యక్షత వహించారు.

శ్రీ కె. ఎం. సాలిత్ ఆలీ (ఆర్మ్డ్ జైలింగ్ కార్యదర్శి) మాట్లాడుతూ 23వ తేదీ సమ్మె జయప్రదం చేయవలసిందిగా, కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

ప. గో. జిల్లాలో ధాన్యం ధర తగ్గుదల

హైదరాబాద్, ఏప్రిల్ 8: పశ్చిమ గోదావరి జిల్లాలో ముతక ధాన్యాల బస్తా ధర 80-90 రూ.లకు తగ్గినదని, ధరలుతగ్గుముఖం పట్టున్నాయనీ రెవిన్యూమంత్రి శ్రీ పి. నర్సారెడ్డి నిన్న పత్రికలవారికి చెప్పారు.

చక్కెర మిల్లులకు హెచ్చు పరపతి: రిజర్వుబాంకుకు వ్యవసాయ శాఖ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: చెరకు రైతులకు బకాయిలు చెల్లించడానికి వీలుగా చక్కెర మిల్లులకు ఇచ్చే ఋణాల పరిమితిని పెంచాలని రిజర్వు బాంకును, ఆర్థికశాఖను వ్యవసాయ శాఖ కోరింది.

ఈ విషయం వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ షేరవాజ్ ఖాన్ నేడు లోక్‌సభలో వ్యవసాయశాఖ పద్దులపై చర్చలో కల్పించుకుంటూ తెలియజేశారు. రిజర్వు బాంకు ప్రస్తుత పంపత్సరానికి పరపతి పరిమితి విరుబడిపోయిలోనే నిర్ణయించిందని చెప్పారు. ఈ ఏడాదిలో చక్కెర ఉత్పత్తికై లక్షల టన్నుల పెరిగిందని మిల్లులకు లభ్యమయ్యే ఋణం పంపిణీఅయిపోయిందని అన్నారు.

శ్రీ గెండాసింగ్ (కాం) శ్రీ దండావతే(సి) మంత్రి ప్రసంగానికి ఆటంకం కల్పిస్తూ బీహారు, యు. పి. లలోనే ఈ బకాయిలు రు. 100 కోట్లు మేరకు పెరిగాయని, మొత్తం రు. 120 కోట్లు ఇవ్వాల్సివున్నారని చెప్పారు.ఖాన్ మాట్లాడుతూ పరపతి పరిమితి పెంచడానికి తగు నిర్ణయం త్వరలోనే జరుగగలదని చెల్లడించారు. బకాయిలు చేరుకపోయిన మాట నిజమే నన్నారు. ఉత్పత్తి పెరిగినందున ఎగుమతులు కూడా బాగానే పెంచడం జరుగుతుంటన్నారు. సీరుడు 450 వేల టన్నుల మేరకు ఎగుమతి జరిగిందని తెలిపారు. విదేశాలకు నౌకలలో త్వరగా పంపడానికి వీలుగా కొంత చక్కెరకు శీవుల వద్ద నిల్వచేసి వుంచబడుతుందని, వాణిజ్యశాఖ, ప్రభుత్వ వాణిజ్య సంస్థ రెండింటికీ తెలియజేయడం జరిగిందని వివరించారు.

సరిగాను లేక సక్రమంగాను వ్యవహరించని చక్కెర మిల్లుల స్వాధీనానికి రాష్ట్రాలకు అనుమతి నివ్వడం జరిగిందని చెప్పారు. చెరుకు ధర గురించిన విమర్శలు ప్రస్తావిస్తూ కనీస ధర ఇదివరకే నిర్ణయింపబడివున్నదనీ, అయితే ఇప్పటివరకు చెరకు ధరను కొన్ని మిల్లులు పెంచలేదని చెప్పారు.

భార్గవ కమిటీ నివేదికను త్వరగానే పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. జాతీయీకరణ గురించిన ఆ నివేదిక ఏక్షణాన మయినదికాదని చెల్లడించారు. సహకారోద్యమంలో బలహీనత కలదన్న సభ్యుల విమర్శలతో మంత్రి ఏకీభవించారు. కొన్ని రాష్ట్రాలలో బకాయిల సమస్యలు సరిగా లేవన్నారు. ఈ కారణంగా నిధుల మంజూరు అదుపు చేయబడిందని చెప్పారు. రిజర్వు బ్యాంకు యు. పి., బెంగాల్‌లలో పరిస్థితి పరిశీలించిందని, తగు చర్యలు గైకొనబడుతున్నవని వివరించారు.

తమిళనాడు మంత్రిపై ఆరోపణల విచారణకు సంఘం

మదరాస్, ఏప్రిల్ 8: తమిళనాడు పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ పి. యు. వన్నుగం 1971లో ఆహారశాఖ మంత్రిగా వున్న సమయంలో చేయబడిన కొన్ని ఆరోపణలను గురించి దర్యాప్తు చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం ఏకసభ్య న్యాయవిచారణ సంఘాన్ని నియమించింది.

మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ టి. రామప్రసాదరావు, ఏక సభ్యసంఘానికి నియుక్తులైనారు.

1971లో తంజావూర్ సహకారమార్కెటింగ్ సొసైటీలో వున్న చిలియ్యపునిల్వల విక్రయం సందర్భంలోను, ఆ బియ్యం విడుదలలో, రాయబారాలద్వారా కుదుర్చుకొనబడిన కాంట్రాక్టును ఆమోదించిన సందర్భంలోను ఆహారమంత్రిగా శ్రీ వన్నుగం, తన పదవికి గల అధికారాలను దుర్వినియోగం చేశారన్న ఆరోపణలను గురించి యీ సంఘం దర్యాప్తు చేస్తుంది.

ఈ సంఘం తన నివేదికను మూడు నెలాల్లో, ప్రభుత్వానికి సమర్పిస్తుంది. అసిలూ సందర్భంలో జారీ చేయబడిన ప్రభుత్వ ప్రకటన పేర్కొన్నది.

శ్రీ వన్నుగంపై న్యాయవిచారణ జరిపించాలనే వాదాన్ని ప్రభుత్వం అంగీకరించినట్లు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి నేడు శాసన సభలో లుంతకుముందు ప్రకటించారు.

ఈ న్యాయవిచారణ కారణంగా శ్రీ వన్నుగం రాజీనామా చేయవలసిన అవసరం లేదని ముఖ్యమంత్రి, తరువాత పి. టి. ఐ. నిలేఖరికి తెలియజేశారు. ఇతర రాష్ట్రాలలో గూడా కొందరు మంత్రులపై న్యాయ విచారణలు వున్నాయనీ, కనీవారు రాజీనామా చేయలేదనీ ఆయన తెలిపారు.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 శ్రీ రాణా బహదూర్ సింగ్ (ఇం) తాము వ్యవసాయ ధరల కమిషన్ సభ్యత్వానికి రాజీనామా ఇస్తున్నామని నిన్న లోక్‌సభలో ప్రకటించారు.

గోధుమ ధర క్వింటాల్ కు రు 105 రూపాయలుగా నిర్ణయించడం పాలా అన్యాయమనీ, ఈ తక్కువ ధరకు అధికోత్పత్తి పనిగా తాము రాజీనామా చేస్తున్నామని ఆయన వెల్లడించారు.

ఇండోర్‌లో కర్ఫ్యూ తొలగింపు: ప్రశాంత స్థితి

ఇండోర్, ఏప్రిల్ 8: నగరం పడమటి భాగంలో రెండువర్గాల మధ్య జరిగిన కొట్లాటలను పురస్కరించుకుని మొన్న సాయంత్రము కర్ఫ్యూ విధించిన భాగంలో నిన్న పరిస్థితి మెరుగైంది. ఈ సంగతి పోలీసు వర్గాలు తెలియ చేశారు.

ఉదయం 8 గంటలకు కర్ఫ్యూ తొలగించినా ఎలాంటి సంఘటనలూ జరగలేదు. అయితే ముందు జాగ్రత్తకోసం ఈ ప్రాంతంలో పలుగురు, అంతకుమించి ఎవరూ గుమికూడరాదన్న 144వ సెక్షనుక్రింద జారీచేసిన నిషేధాజ్ఞ ఇంకా అమలులో ఉంచడం జరిగింది.

రష్యాలో రైళ్లు ఢీకొని కొన్ని వందలమంది మృతి

మాస్కో, ఏప్రిల్ 8: ఒక లిథువేనియన్ రైలు, గ్యాసోలిన్‌తో నిండిన ఒక సైనిక రవాణా రైలు ఢీకొనగా కొన్నివందలమంది చనిపోయివుంటారని మాస్కోకు అందిన వార్తలు తెలుపుతున్నాయి. గతశుక్రవారం నాడు ఈ సంఘటన సంభవించింది.

ఢీకొన్నప్పుడు రైలుకు రెండు మంటలు చాలా ఎత్తుకు రివ్వున లేచాయి. సోవియట్ పత్రికలు ఈ వార్తలు ప్రచురించలేదు. కాని ఒక స్థానిక వార్తాపత్రిక ఈ సంఘటన ఫలితంగా కొన్ని మరణాలు సంభవించినవని ధృవ పరచింది.

శిథిలాలలో వందల మంది చిక్కుబడి వుండడం తాను చూసినట్లు ఒక లిథువేనియన్ చెప్పినట్లు వెల్లడించింది. మండుతున్న గ్యాసోలిన్ వారిపై చిమ్మిందని వాలుగు అంతస్థుల ఎత్తుకు మరణల లేదన పని వివరించాడు.

శ్రీశైలం, మహానందికి ప్రత్యేక బస్సులు

కర్నూలు, ఏప్రిల్ 8: ఉగాది పండుగ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లోక్కు రవాణా సంస్థ ఈనెల 8 నుండి 15వ తేదీ వరకు యాత్రికుల సౌకర్యార్థం కర్నూలు, ఆత్మకూరు, నంద్యాల, ఆదోని నుండి శ్రీశైలం, మహానంది పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులను నడుపుతుంది. (స్వ.వి.)

శ్రీశైలంలో రామనామ సప్తాహం

శ్రీశైలం, ఏప్రిల్ 8: శ్రీ అవధూతేంద్ర సరస్వతీ స్వాములవారి ఆధ్వర్యాన శ్రీశైలమహాక్షేత్రములో వారం రోజులుగా జరిగిన శ్రీరామ నామ సప్తాహం నిన్న జరిగిన పూర్ణాహుతితో ముగిసినది. ఈ సప్తాహానికి తెలుగుదేశం నలుమూలలనుంచి వేలకొద్దీ భక్తులు స్త్రీలు, పురుషులు వచ్చారు. శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి దేవస్థానం కార్యనిర్వాహక ఉద్యోగి శ్రీ కె. వి. నరసింహమూర్తి తర్లపాడు నక్షత్రంలో జరిగిన సప్తాహానికి మంచి సహకారం ఇచ్చారని నిర్వాహకులు కృతజ్ఞతను ప్రకటించారు.

నగరవార్తలు

కారు విడిభాగాల ఫ్యాక్టరీ

పరిశ్రమలమంత్రి శ్రీ బసిరెడ్డి 7వ తేదీ సాయంత్రం బాలాజీనగర్‌లో స్వయం ఉపాధి పథకం కింద శ్రీ రామకృష్ణ ఏర్పాటు చేసిన కారు విడిభాగాల కర్మాగారానికి ప్రారంభోత్సవం చేస్తూ సాంకేతిక నిపుణులు, అనుభవం కలవారు పెట్టే పరిశ్రమలు, మీగతావారు పెట్టేవాటికన్నా మెరుగుగా నిర్వహింపబడగలవనే ఆకాంక్షను వ్యక్తపరచారు. ఇదే విధంగా నిరుద్యోగులుగా వున్న సాంకేతిక నిపుణులు ముందుకు వచ్చి ఇంకా పరిశ్రమలు స్థాపించి, తద్వారా రాష్ట్రసౌభాగ్యం పెంచాలని కోరారు.

ఈ పరిశ్రమకు లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టడం జరిగింది. పరిశ్రమల శాఖ డైరెక్టర్ శ్రీ పి. ఎస్. కృష్ణన్ అధ్యక్షతన వహిస్తూ, ఈ సంస్థ దిగ్విజయం కావాలని ఆకాంక్ష వెలిబుచ్చారు.

మాజీ సైనికుల సంక్షేమ సంఘం

మాజీ సైనికుల సంక్షేమ సంఘం, కొత్తగా ఏర్పాటు అయింది. ఈ సంఘానికి అధ్యక్షులు ఫ్లైట్ లెఫ్టినెంట్, (అధ్యక్షుడు) ఇబ్రహీం ఖాన్, కె. జార్జి (ఉపాధ్యక్షులు) మీర్జా నబి (ప్రధాన కార్యదర్శి) రంగనాయకులు (కార్యదర్శి) కామేశ్వరరావు, (కోశాధికారి) ఎన్నికయ్యారు.

కంటోన్మెంట్ ఆస్పత్రి

ఆంధ్ర సబ్ ఏరియా కమాండర్ బ్రిగేడియర్ సి. డి. మోహన్ 7వ తేదీన కంటోన్మెంట్ ఆస్పత్రిని సందర్శించారు. కార్యనిర్వాహణాధికారి శ్రీ టి. ఇ. శ్రీనివాసన్, బ్రిగేడియర్ మోహన్ వెంట వున్నారు. ఆసుపత్రిని పరిశుభ్రంగా వుంచవలసిందిగా అధికారులకు బ్రిగేడియర్ సలహా ఇచ్చారు.

వివిధ వార్డులలో తిరిగి ఆయన రోగులను పలకరించి సమస్యలు చేశారు.

గాండ్ల సంఘం

జంట నగరాలలో గాండ్ల (తెలు) సంఘ సమావేశం 6వ తేదీన శాసన సభ్యుడు శ్రీ జి. వి. కోటేశం అధ్యక్షతన జరిగింది. తెలుగుపుస్తకాలను ప్రభుత్వం వెనుకబడిన తరగతుల్లో పరిగణించి నప్పటికీ, ఎట్టి సౌకర్యాలు కల్పించబడనందుకు ఈ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది.

ఎస్. ఎస్. సి. ఉచిత బోధన

సికింద్రాబాద్‌లోని మానవత యువజన సంఘం వారు 1975 నవంబర్‌లో జరుగు ఎస్. ఎస్. సి. విద్యార్థులకు, ఉచిత బోధనా సౌకర్యం కలుగజేస్తారు. తెలుగు బోధక భాషగాగల విద్యార్థులు ఈ సౌకర్యం పొందవచ్చు. వివరములు కవాడీగూడాలోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ నుండి పొందవచ్చని సంఘం ప్రధాన కార్యదర్శి, శ్రీ ఆర్. సత్యనారాయణ తెలియ జేశారు.

పంజాబ్ ముఖ్యమంత్రికి సన్మానం

ఆంధ్ర ప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం వారు ఈనెల 6వ తేదీన పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ జైల్ సింగ్‌కు సన్మానించారు.

సంఘం అధ్యక్షుడు శ్రీ వె. ఎస్. రావు, అధ్యక్షత వహించి, శ్రీ సింగ్‌కు సన్మానపత్రం సమర్పించారు.

రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ జె. చొక్కారావు ప్రసంగించారు. శ్రీ బి. ఎస్. వారి పందన సమర్పణ చేశారు

సహగమనం ఆచారంగురించి పూనా /పొఫెసర్ కొత్త సిద్ధాంతం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: పతి లేక సహగమనం ఆచారం ఎట్లా వచ్చిందో, ఎప్పుడు వచ్చిందో తెలుసా?

పూర్వపు దేశ పాలకవర్గం వారి బహుభార్యత్వము, స్త్రీలోలత్వం రాణులు, ఉంపుడుకత్తెల మధ్య వైరాలు, తద్వారా రేకెత్తే కుతంత్రాలు, కుట్రల మూలంగానే భర్త చితిపై భార్య సహగమనంచేసే ఆచారం బయలుదేరిందనీ, క్రీస్తు పూర్వం మూడవ శతాబ్దంలోనే టుది ఆచరణలోకి వచ్చిందనీ ఒక కొత్త సిద్ధాంతం ఇప్పుడు ప్రతిపాదింపబడింది.

పూనాలోని 'గోఖలే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాలిటిక్స్ అండ్ ఎ

అంచనాలమేరకు ధాన్యం దిగుమతి అవసరం కాకపోవచ్చు: షిండే

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: రాబోయేరుణంలో ఆహారధాన్యాలు బాగా పండే అవకాశం కనిపిస్తున్నందున 1975-76 బడ్జెట్‌లంచనాలకన్నా తక్కువ ఆహారధాన్యాలు దిగుమతి చేసుకోవచ్చని భారిస్తున్నట్లు స్వసహాయశాఖ సహాయమంత్రి శ్రీ ఎ. పి. షిండే నిన్న లోక్‌సభలో చూచించారు.

ప్రస్తుత పరిస్థితిని బట్టి బడ్జెట్ అంచనాలలో చూచించిన విధంగా 5.5మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకుంటారా అని శ్రీ జ. వి. నాయక్ అడిగిన ప్రశ్నకు మంత్రి ఈవిధంగా సమాధానం ఇచ్చారు.

అంతే దిగుమతులు ఏమేరకు జరిగేదీ నిశ్చితంగా చెప్పడం కష్టం అని శ్రీ షిండే అన్నారు. దిగుమతులకు బడ్జెట్‌లో అవకాశం కల్పించినా సరిగా ఎంతమొత్తం దిగుమతి చేసుకోవాలనేది నిదానంగా నిర్ణయించడం పరిపాటి అని ఆయన అన్నారు.

పంటల పరిస్థితి చాలా ఆశాజనకంగా ఉంది. కనుక దిగుమతి అవసరాలను తిరిగి అంచనా వేయవలసి ఉంటుంది. అయితే మనం అప్రమత్తంగా ఉండాలి. ఖరీఫ్ పనికిరాదు అన్నారాయన.

పంటలు బాగా పండే అవకాశం కనిపిస్తోంది. గనుక, వచ్చేయేడాదికోసం దిగుమతులు చేసుకుంటారా అని శ్రీ కె. కె. ఎన్. భగత్ ప్రశ్నించారు.

ఇప్పటి పరిస్థితి ఇలాగే కొనసాగినట్లయితే బఫర్ నిల్వలు ఏర్పడే అవకాశాలేకపోలేదు. అలా నిల్వ చేసేందుకు దేశంలో ప్రభుత్వం సేకరించే ధాన్యాన్ని, దిగుమతిచేసుకునేదాన్ని కూడా వినియోగించవచ్చు అని మంత్రి అన్నారు.

దిగుమతి చేసుకోదలచిన దానిలో పి. ఎల్-480 క్రింద కుదిరే దెంత అని శ్రీ పీలూ మోడీ ప్రశ్నించారు. 1975 జూన్30 వరకు 8 లక్షల టన్నులని శ్రీ షిండే జవాబిచ్చారు.

పి. ఎల్. 480 క్రింద 2, 3 లక్షల టన్నుల బియ్యం దిగుమతి చేసుకునేందుకు ప్రభుత్వం అమెరికా అనుమతికోరిందాలని శ్రీ ఇంద్రజిత్ గుప్తా ప్రశ్నించారు. భారత్ ఇంతకు పూర్వమే బసుమతి బియ్యం కొన్ని దేశాలకు ఎగుమతి చేస్తూ ఉన్నందున ఆవిధంగా అనుమతించడానికి వాషింగ్టన్ నిరాకరించిందా అని కూడా అడిగారు.

ఈవిషయమై కొంత చర్చ జరిగినమాట నిజమే. అయితే బసుమతిబియ్యం ఎగుమతి చేసే మన పొక్కు వరులుకోడానికి మనం సిద్ధంగా లేము, ఎవరైనా మనను ఆపేయత్నంలో శాసించ దలిస్తే మనంలొంగక రించేదిలేదు అని షిండే బదులు చెప్పారు.

తమిళనాడులో ఏర్పడ్డ పరిస్థితిని పురస్కరించుకుని బియ్యం దిగుమతి చేసుకోడం అవసరమా అని ప్రభుత్వం ఆలోచిస్తోంది. అంతర్జాతీయ విపణిలో బియ్యం ధరచాలా ఎక్కువగా ఉంది. ఒక టన్ను బియ్యం ధర కాబోలు సొమ్ముతో రెండుమూడు టన్నుల గోధుమ కొనవచ్చు. ఇట్టి స్థితిలో బియ్యం దిగుమతి ప్రయోజనకరమా అన్నదే ప్రశ్న అన్నారాయన. ఈ విషయమై ఇచ్చిన పైన నిర్ణయం ఏదీ జరుగలేదన్నారు.

అంతర్జాతీయ విపణిలో గోధుమధర టన్ను 130-140 డాలర్లుగా ఉందని ఇది క్వింటాలు రు. 110 కి సమానమని వివరించారు.

జె.పి. హత్యకు కుట్ర

బీహారు మాజీ ముఖ్యమంత్రి ఆరోపణ

పాట్నా, ఏప్రిల్ 8: శ్రీ జయప్రకాశ్ నారాయణను హత్య చేయడానికి కుట్ర జరుగుతోందని, ఇంతవరకూ ఆయనపై మూడు హత్యాప్రయత్నాలు జరిగాయని బీహారుమాజీ లోక్‌దళ్‌వాయకుడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ కర్పూరీఠాకూర్ ఆరోపించారు.

ఏప్రిల్ 5 వ తేదీన పాట్నాలో పోలీసు కాల్పులు జరిగినప్పుడు మొదటి హత్యాప్రయత్నం జరిగిందని, నవంబరు 4 వ తేదీన బీహారు శాసనసభ ముందు జరిగిన ప్రదర్శనలో జె. పి. పై లాఠీఛార్జి జరిగినప్పుడు రెండవ హత్యాప్రయత్నం జరిగిందని, మొన్న కలకత్తాలో మూడవ ప్రయత్నం జరిగిందని ఆయన అన్నారు.

సివిల్ సప్లయ్ సంస్థ

పశ్చిమ గోదావరి శాఖ ప్రారంభం

భీమవరం, ఏప్రిల్ 8: కొత్తగా ఏర్పాటు చేయబడిన రాష్ట్ర సివిల్ సప్లయ్ సంస్థ తాలూకా పశ్చిమ గోదావరి జిల్లా శాఖకు నిన్న జిల్లా కలెక్టరు శ్రీ జి. కుమారస్వామిరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు.

జిల్లాలో బియ్యం సేకరణ లక్ష్యాన్ని సరి వేర్చడానికి మిల్లర్లు సహకరించాలని కలెక్టరు కోరారు.

సంస్థ క్రమేపీ తన కార్యకలాపాలను విస్తరించి ప్రజలకు నిత్యావసర వస్తువులను సరఫరా చేయగలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

సంస్థ మేనేజరు డైరెక్టరు శ్రీ టి. ఆర్. ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ రాబి కాలంలో పశ్చిమ గోదావరి, గుంటూరు, నల్గొండ జిల్లాలలో సంస్థ పలజైలేచేటన్నుల బియ్యాన్ని సేకరిస్తుందని ఆయన చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం సంస్థకోసం 50 లక్షల రూపాయలను విడుదలచేసిందని, త్వరలో మరో ఇంత మొత్తం విడుదల చేయబడుతుందని, భారత రిజర్వుబ్యాంకు కూడా మూడుకోట్ల రూపాయల నగదు బ్యాంకు సహాయాన్ని మంజూరు చేసిందని ఆయన తెల్పారు.

స్థానికావసరాలను తీర్చనిమ్మట బియ్యాన్ని జిల్లాలోనుండి ఎగుమతి చేయాలని శ్రీ విజయకుమార్‌రాజు, ఎం. ఎల్. ఏ. విజ్ఞప్తి చేశారు.

బియ్యం సేకరణలక్ష్యాన్ని నెరవేర్చడంలో మిల్లర్ల సంఘం కార్యదర్శి శ్రీ రామచంద్రరాజు హామీ ఇచ్చారు.

విద్యార్థులకు విశ్వవిద్యాలయ జీవితంలో నిమగ్నత: హాసన్

తిరుపతి, ఏప్రిల్ 7: విశ్వవిద్యాలయ జీవితంలో విద్యార్థులు నిమగ్నులయ్యేందుకు విడవకుండా కృషిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రతి విశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాల ఇందుకు విద్యార్థులతోసంప్రదించి ఒక పథకం తయారు చేసుకోవాలి అని గత శని ఆదివారాలలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ప్రకాశం గోవిందరాజుల స్మారక ఉపన్యాసాలిస్తూ కేంద్ర విద్యామంత్రి శ్రీ నూరుల్ హసన్ పలుమారు ఇచ్చారు.

విద్య అభివృద్ధి విద్యార్థులు అధ్యాపకుల మధ్య సహకారాలతో కూడిన విషయం. ఇందులో ఉభయులూ ఒకరి నుంచి ఒకరికు నేర్చుకోడం జరుగుతూ ఉంటుంది అని ఆయన అన్నారు.

విశ్వ విద్యాలయ విద్యార్థులు పరోక్షజనులు. వారిని అలాగే చూడాలి. విద్యారంగంలో విశ్వవిద్యాలయస్థాయి విద్యార్థుల నిమగ్నత అందువల్ల అవసరం. అది సమర్థనీయం కూడాను, విద్యార్థులోకం దానినికోరి కోరకపోయినా ఇది తప్పనిసరి అన్నారాయన.

విశ్వవిద్యాలయ పట్టభద్రులకు ఉద్యోగాలు కల్పించే హామీ ఉండాలన్న కోర్కెను వ్యక్తపరించి, ఇది నేను అర్థం చేసుకోగలను. వారు విద్యలో గణ్యతను, సామర్థ్యాన్ని సాధించినా సమాజంలో పనికిరానివారుగా, నిష్ప్రయోజకులుగా చూడబడటం, పనిచేసే తాము గౌరవంగా జీవించలేకపోవడం వల్ల వారిలో కలిగే నిరాశానిస్పృహలు, నాటివల్ల వారు కోపతాపాలకు లోనుకావడం కూడా గమనించ గలనని విద్యామంత్రి అన్నారు.

అయితే విద్యావంతులైన నిరుద్యోగుల సమస్య బహుజటిలమైనది అని, అప్పుడప్పుడు దీని పరిష్కారానికి కొంత సూచిస్తూ ఉండే చిట్కాలు పనిచేయవని శ్రీ హసన్ అన్నారు. "ఉదాహరణకు, ఉన్నత విద్యాస్థాయిలో ఉద్యోగాలకు పనికివచ్చేవిధంగా కోర్సులను ప్రవేశపెట్టి ఈ సమస్యను క్షణంలో పరిష్కరించవచ్చని కొందరు అంటూ ఉంటారు. ఇది సరైన పూహాకారు. ఉద్యోగాలు, స్వయం ఉపాధి కల్పనావకాశాలు, సమాజంలో కోరుకోల్లుగా ఉన్నాయనుకోడం పొరపాటు. విశ్వవిద్యాలయస్థాయిలో అవసరమైన శిక్షణ ఇస్తే చాలదు" అని ఆయన అన్నారు.

విద్య గరపడం, ఉద్యోగాలకు శిక్షణఇవ్వడం వేరు వేరు విషయాలు. ప్రత్యేక ఉద్యోగాలకు శిక్షణ ఇవ్వడం విశ్వవిద్యాలయాల పనికాదు. ఉన్నత పాటశాలలలోను, వృత్తి విద్యాసంస్థలలోను ఈ పని జరగల్సి ఉంటుంది అన్నారాయన.

సమాజంలో ఏదో ఒక వర్గానికి ఉద్యోగాలకు హామీ ఇవ్వడం సమర్థనీయం కాదు. ఒకవేళ అలాంటి హామీ ఇవ్వాల్సివస్తే, అది బలహీన వర్గాలకు ఇవ్వాలి. అంతేకానిఉన్నత విద్య నభ్యసించిన వారికి కాదు.

సెకండరీ విద్య సంస్కరణల ఆవశ్యకతను నొక్కి చెపుతూ, అన్ని రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలలో సబేండ్ల సెకండరీ విద్య, రెండేండ్ల ఇంటర్‌మీడియేట్ విద్య, మూడేళ్ల డిగ్రీ విద్య ఒకేవిధంగా అమలు జరగాల్సిన అవసరాన్ని ఆయనపొక్కి వక్కాణించారు.

విద్యార్థి వేతనాలు: దరఖాస్తులకు ఆహ్వానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: ఆమోదింపబడిన సెకెండ్రెరియల్ సెకండరీ పాటశాలల్లోని విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు ఇచ్చేపథకం క్రింద భారత ప్రభుత్వం 500 స్కాలర్ షిప్పులు ఇవ్వడానికి దరఖాస్తులను కోరింది.

తల్లిదండ్రుల ఆదాయం నెలకు ఐదు వందల రూపాయలకు మించిన విద్యార్థులకు ప్రతిభ మరియు ఆర్థికస్థితి ఆధారంగా ఈ స్కాలర్ షిప్పులు ఇవ్వబడతాయి.

11—12 సంవత్సరాల వయస్సు పిల్లలకు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలు ప్రాథమిక పరీక్షి జరుపుతాయి. ఆ పరీక్షలో నెగ్గినవారిని ఆ ప్రభుత్వాలు సిఫారసు చేస్తాయి. వారి కప్పుడు అఖిల భారత పరీక్ష జరుపబడుతుంది. ఈ పరీక్షలో నెగ్గినవారికి స్కాలర్ షిప్‌లు ఇస్తారు.

సెకండరీ పాటశాల విద్యాభ్యాసం అంతటికీ స్కాలర్‌షిప్పు లిస్తారు. ఏ స్కూలు కోబడిన విద్యార్థులందరికీ స్కూలు ఫీజు పూర్తి మొత్తాన్ని అనగా ట్యూషన్ ఫీజు, రెసిడెన్షియల్ ఫీజులు, పుస్తకాలు, తదితర వస్తువుల ఖరీదును చెల్లిస్తారు. నెలకు రు. 250, అంతకన్నా తక్కువ ఆదాయం లోని విద్యార్థులకు ఇవిగాక పై ఖర్చులకు, బట్టలకు కొంత డబ్బు ఇస్తారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు గ్రంథాలయాల తోడ్పాటు

నిజామాబాదు, ఏప్రిల్ 7: ప్రజాస్వామ్య పరిరక్షణకు గ్రంథాలయాల అభివృద్ధివింతగానో తోడ్పడుతుందని పురపాలక శాఖా మాత్యులు శ్రీ చల్లా సుబ్బారాయుడు 3వ తేదీన ఇచ్చట జిల్లా గ్రంథాలయ సంస్థ వారు నిర్మించుతున్న గ్రంథాలయ భవనమునకు శంకుస్థాపన గావిస్తూ తెలిపారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు శాసన సభ్యులు శ్రీ యం. నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. సభికులకు స్వాగతం తెలుపుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీ బి. యల్. గంగారాం జిల్లాలో ప్రస్తుతము కేంద్ర గ్రంథాలయమునకు అదనముగా 20 శాఖా గ్రంథాలయములు నిర్వహింపబడుతున్నాయని, అంతేగాక స్త్రీలకు, పిల్లలకు ప్రత్యేకముగా ఒక గ్రంథాలయము, మూడు సంచార గ్రంథాలయాలు నిర్వహింపబడుతున్నాయని తెలిపారు. 1975-76 సం.లో జిల్లాలో 5000 జనాభాగల గ్రామాలన్నిట గ్రంథాలయాలు నెలకొల్పుటము, ప్రతి గ్రంథాలయ శాఖను కేంద్రముగా తీసుకొని కనీసము 200 గ్రామాలకు గ్రంథాలయ సేవ నందించుటము జిల్లాగ్రంథాలయ సంస్థ ధ్యేయమనియు ప్రజా సహకార మెంతేని దీని కవసరమని తెలిపారు.

అంతేగాక -బోధను,కామారెడ్డి,ఆర్మూరు గ్రంథాలయ శాఖలకు భవనాల నిర్మాణము ఈ సంవత్సరంపూర్తి చేయుటద్వారా నిర్వకటం చారు. జిల్లాలోని మునిసిపాలిటీలు సక్రమముగా గ్రంథాలయ సెస్సును చెల్లించటాన్ని ప్రశంసిస్తూ, గ్రామ సంచాయతీలు గూడ తప్పనిసరిగావారు వసూలు చేసిన గ్రంథాలయ సెస్సు లైబ్రరీ ఫండుకు జమ చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భములో బోధను మునిసిపాలిటీ చెల్లించ వలసిన 4,500ల లైబ్రరీ సెస్సు మొత్తానికి చెక్కును మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు శ్రీ బి. యల్. గంగారాంకి యిచ్చారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీ కె. నాగేశ్వరరావు వందన సమర్పణ గావించారు.

తప్పకచూడండి
శ్రీవిఠల్ ప్రొడక్షన్స్ & కోవారి
నిర్మాత
బి.విఠలాచార్య
దర్శకత్వం
జి.వి.ఆర్.శేషగిరిరావు

అమ్మబడును
అన్ని రకములైన మరియు సైజులలో వర్క్‌షాపు, ప్రింటింగ్‌ప్రెస్, పామిల్లు యంత్రములు అభించును. వెంటనే సరఫరా యివ్వబడును. వాయిదాల కొనుగోలు వరితి కూడా గలదు. MODI, 28-E, Post Office Road, Madras-1.

అమ్మకము
భారీ పరిమాణములందున్న కోళ్ల యెఱువు వెంటనే సరఫరైన తేయునకు అమ్మకమునకై సిద్ధముగా నున్నది. ఫోన్: 41206. వివరములకు వ్రాయండి: లక్ష్మీ నారాయన్, 'హైవే ఫార్మ్స్', 877, తిలక్ రోడ్, హైదరాబాద్—1. ఆంధ్రప్రదేశ్.

అందమైన, నాణ్యమైన, స్వచ్ఛమైన
కంచి పట్టుచీరెలు
ఉగాది సందర్భమున మంచి సదవకాశం
ప్రత్యేక రిబేటు 10% + 10%
6-4-75 నుండి 17-4-'75 వరకు
కాంచీపురం కామక్షమ్మ సిల్కు చేనేత సహకార సంఘం,
స్టాల్ నెం. 17
విజయవాడ, గాంధీనగరం జింఖానా క్లబ్ ఆవరణలో
కో ఫ్ ఫాబ్రిక్స్
చేనేత వస్త్ర ప్రదర్శనమునందు
హెడ్ ఆఫీసు:
కామక్షమ్మ సిల్కు వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ,
168-A, గాంధీ రోడ్ — కాంచీపురం — ఫోన్ నెం. 2202
సేల్సు డిపో: 27, 11 అగ్రహారం — సేలం-1
K. S. పార్థసారథి, ప్రెసిడెంటు. T. P. లక్ష్మణన్, బి.కాం., సెక్రటరీ.

ఏప్రిల్ 12 విడుదల
ఉదయం అటతో
సత్యనాభ . పద్మశ్రీ
సినిమావైభవం
"సినిమావైభవం" చిత్రంలో ఒకభాగం
ఆగండి ఆలోచించండి లోనేను నటించాను.
కొన్నివేల ప్రదర్శనలద్వారా అందరూచూసి మెచ్చుకొన్న నాటికయిది. ప్రపంచ తెలుగు మహాసభల నిభినేవరణము మేము ప్రదర్శించాం. అదే నాటిక ఈ రోజు సినిమారూపం దాల్చింది. నేటి సమాజానికి చక్కని సందేశాన్ని అరిబించే యిశివృత్తం గలది నాటిక. మీరు చూసి, మళ్ళీ మళ్ళీ చూసి మీ అభిప్రాయాలు నాకు వ్రాస్తారని ఆశిస్తున్నాను
మీ
రుండ్ల బ్రహ్మాచార్యి
నిర్మాణంలో అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన నటీనటులు
నిర్మాత: లక్ష్మీఫిల్మ్ వారి ఉదయరాజకుమారుడు
ఏప్రిల్ 11 నుండి విడుదల
జమీందార్
పెరిటి పిక్చర్స్ వారి

కళ్లముందే కలలు ఫలించిన రోజు

మన రాష్ట్రంలో 70 శాతానికి పైగా ప్రజలు గ్రామాల్లో నివసిస్తున్నారు. వారి ఆశలూ ఆశయాలూ, వారి సుఖాలూ సంతోషాలూ అన్నీ వారు దున్నుకొనే పొలంమీదే ఆధారపడి వున్నాయి. ఆ పొలాన్ని వారు దున్నుకొనే పద్ధతీ, దాని ఫలసాయం మీద వారికిగల హక్కు భుక్తాల తీరుతెన్నులూ ఆ ప్రజల సాంఘిక జీవితంపైనా, ఆర్థిక స్థితిగతుల పైనా ఎంతగానో ప్రభావం చూపిస్తాయి. అందుకే అత్యధిక శాతం ప్రజలకు సాంఘిక, ఆర్థిక న్యాయాన్ని కల్పించే ఉద్దేశంతో భూసంస్కరణల చట్టాన్ని శాసన సభ రూపొందించింది.

మన రాష్ట్రంలో యీ యేడు జనవరి 1వ తేదీ నుండి భూ సంస్కరణలు అమలు జరుగుతున్నాయి. 1973వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ భూ సంస్కరణల (భూ కమతాల గరిష్ట పరిమి)చట్టం—అంటే 1973సంవత్సరపు 1వ చట్టం—ఆనాటినుండి అమల్లోకివచ్చింది.

ఈ చట్టంలోని 8 (1) వ సెక్షన్ ప్రకారం, 1971 జనవరి 24 వ తేదీనగాని, తరువాతగాని బదిలీచేయబడిన లేక ఒక ట్రస్టు ఏర్పాటు చేయబడిన భూమితో సహా 1975 జనవరి 1వ తేదీనాటికి 10 ఎకరాల మాగాణి లేక 25 ఎకరాల మెట్ట భూమికి మించిన భూమి విస్తీర్ణం కలిగివున్న ప్రతివ్యక్తి, లేక కుటుంబ యూనిట్, ప్రకటించబడిన తేదీ లగాయతు 30 రోజులలోగా, లేక ప్రభుత్వ ప్రకటన ద్వారా పొడిగింపబడిన గడువులోగా తమ భూమి వివరాలను ట్రిబ్యునల్ ముందు ప్రకటించుకోవాలి. 1974 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ భూ సంస్కరణల (భూ కమతాల గరిష్ట పరిమితి) నిబంధనలలో నిర్ణయించిన 1వ ఫారం రూపంలో యీ ప్రకటన జరగాలి. ఈ విధంగా ప్రకటించే గడువును ప్రభుత్వం వారు 1975 ఏప్రిల్ 11వ తేదీ వరకు పొడిగించారు.

24 (1) సెక్షన్ ప్రకారం ఏ వ్యక్తి అయిన ఉద్దేశపూర్వకంగా, తగిన కారణాలు లేకుండా యీ విధంగా తమ భూ కమతాల వివరాలను ప్రకటన చేయని పక్షంలో రెండేండ్ల వరకు జైలు శిక్ష, లేక రెండు వేల రూపాయల జుల్మానాకుగానీ, లేక యీ రెండు శిక్షలకుగానీ పాత్రుడవుతాడు.

భూ కమతాల వివరాలు ప్రకటించవలసిన వారు ఎక్కువ భాగం పల్లెసీమల్లో వుండేవారు గనుక వారికి బాగా తెలియగలందులకై యీ ప్రకటన చేయబడింది.

వెంటనే, గడువులోగా, అందరూ యీ వివరాలు ప్రకటించవలసిందిగా విజ్ఞప్తి.

DIPR 490 C 3/Advt/75

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార, పౌర సంబంధ శాఖ, హైదరాబాదు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radhakrishna, Phones: 36992, 35867.